


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 06 మే 2025

పేజీలు 14




## ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోండి

### ఆర్టీసీ బస్టాండ్ స్థలం పరిశీలన

**ఆర్టీసీ గుత్తి డిపో మేనేజర్ గంగాధర్**

**పామిడి, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ బస్టాండ్ స్థలంలోని ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆర్టీసీ గుత్తి డిపో మేనేజర్ గంగాధర్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని సోమవారం ఆయన తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో అక్రమంగా వేసు కున్న షెడ్లు, బంకులను రెండు రోజుల్లో తొలగించుకోవాలన్నారు. లేకపోతే ఎక్కువే స రహదారిపైనే ఎక్కువగా వెళ్తున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులుటర్లతో తొలగిస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సులు బస్టాండ్లోకి రాకుండా 44వ జా రహీం డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే బస్టాండ్లో మరుగుదొడు శిథిలమయ్యాయని, బస్టాండ్ కూడా శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. ఎంతో విలువెన ఆర్టీసీ బస్టాండ్ స్థలం కబ్జాలకు గురవుతోందని, షెడ్లు, బంకులు వేసి బాడుగలకు ఇచ్చి ప్రతినెల రూ. వేలకు వేలు ఇతరుల జేబులలోకి వెళ్తందని ఆరోపించార జిల్లా సర్వేయరుతో కొలతలు వేయించి హద్దులు ఏర్పరచడంతో పాటు ప్రహరీ నిర్మించి ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, ఇమామ్, రాముడు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటనకు..

# ముందస్తు ఏర్పాట్ల పరిశీలన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనుల పరిశీలనకు వచ్చే అవకాశం ఉన్నందున పట్టణ శివారు హంద్రీనీవా కాలువ నుంచి రాగులపాడు పంపు హౌస్ వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను, ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి. జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ పరిశీలించారు. సోమ వారం పట్టణ శివారు చిన్న ముష్టూర్ గ్రామం వద్ద ఉన్న హంద్రీనీవా ప్రధాన కాలువ వద్ద నుంచి కాలువ మీద లత్తవరం బ్రిడ్జి, పిసి ప్యాపిలి, వజ్రకరూర్ మండలంలోని రావులపాడు పంపు హౌస్ వరకు కాలువ వెడల్పు పనులను కలెక్టర్ వినోద్ కుమార్ జిల్లా ఎస్పీ పి. జగదీష్ తో కలిసి పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, మండలంలోని లత్తవరం గ్రామంలో ముందస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఇందులో భాగంగా కాలువ వెడల్పు పనుల వివరాలు, ప్రధాన కాలువ నుంచి ఎన్ని చెరువులకు నీరు అందిస్తున్నారు. పంపు హౌస్ లో ఎన్ని రోజులు నీటిని పంపు చేస్తారు తదితర వివరాలను అధికారుల నుంచి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాగులపాడు వద్ద హెలిపాడ్, సభ నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, గుంతకల్ ఆర్డీవో ఎస్ శ్రీనివాస్, రోడ్లు భవనాల శాఖ ఎస్. ఈ రాజగోపాల్, సీఐలు చిన్న గౌస్, మహానంది, రాజు, మస్తాన్, కెనాల్ ఇన్చార్జ్ డి ఇ పివి రమణ, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, జేఈలు సురేష్ నాయక్, భార్గవి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



జిల్లా పోలీసు కార్యాలయం

## "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"కు 59 పిటీషన్లు

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన " (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)" కార్యక్రమానికి ప్రజల నుండీ 74 పిటీషన్లు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.




## మెరుగైన పాలన అందించడమే మా లక్ష్యం

**- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలోని షిర్డీసాయి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ , నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని,ప్రజల నుండి వివిధ సమస్యల పై 400 పైగా అర్జీలను స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రధానంగా తాగునీటి సమస్యలు మరియు రెవెన్యూ సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు పరిష్కరించామని రానున్న రోజుల్లో మిగిలిన గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పరిష్కారం చూపడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు.

మిగతా 03 ▸▸



## పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని..

**రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్‌కు ఆహ్వానం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఆహ్వానించారు. సోమవారం అనంతపురంలోని ఆర్థిక మంత్రి కేశవ్ స్వగృహంలో కలిసిన ఈవో సాకే రమేష్ బాబు, ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు ఆయనకు రథోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. అంతకముసుపు మంత్రి కేశవ్ ను పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఆర్థిక మంత్రి

మిగతా 2లో

**జై బాలయ్య నినాదంతో దద్దరిల్లిన హిందూపురం**

## పద్మభూషణుడికి ఘనంగా పౌర సన్మానం...

**అంబరాన్నంటిన అభిమానుల సంబరాలు**

**పెద్ద ఎత్తున హాజరైన ఎమ్మెల్యేలు ,పురం టిడిపి నాయకులు**



**హిందూపురం మేజర్ న్యూస్:** పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పురం ప్రజలు, టిడిపి నాయకులు, అభిమానులు ఘనంగా పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అభిమానుల సంబరాలు అంబరాన్ని అంటాయి. పురం జై బాలయ్య నినాదాలతో దద్దరిల్లిపోయింది.స్థానిక హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ కు ఐదు దశాబ్దాలుగా సినీ రగంగంలో తనదైన శైలిలో ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన శుభ సందర్భంగా పద్మభూషణుడు నందమూరి బాలకృష్ణకు హిందూపురం పట్టణంలోని ఎంజీఎం పాఠశాల మైదానంలో ఆదివారం సాయంత్రం ఘనంగా పౌర సత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రహమత్పురం సర్కిల్ నుండి సభా వేదిక వరకు నందమూరి బాలకృష్ణ తన సతీమణి వసుంధర దేవింంలు గుర్రపు బండిలో ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రజలు బాలయ్య దంపతులకు పూలవర్షాన్ని కురిపించారు. సభ ప్రాంగణానికి వచ్చిన బాలయ్యకు మంత్రి సవితమ్మతో పాటు ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు సన్మానించారు. అనంతరం మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,

మిగతా 4లో

పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలకు

## హాజరుకావాలని..

▸▸ మొదటి పేజీ తరువాయి

పయ్యావుల కేశవ్ బ్రహ్మోత్సవాల వివరాలను ఈవో సాకే రమేష్ బాబు, ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్త జనానికి ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి కేశవ్ సూచించారు. ముఖ్యంగా స్వామి దర్శనంతో పాటు నీటి వసతి కల్పించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని అన్నారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని బ్రహ్మోత్సవాలకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

## బెలుగుప్పలో నేడు ఉచిత వైద్య శిబిరం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో స్థానిక ఎం.ఆర్.ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ పుట్టపర్తి సత్యసాయి ధ్యాన మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లు చేయడం జరిగింది. రాచర్ల ప్రాణవసాయి, కాశంశెట్టి సుధీర్, ఆర్.రాజశేఖర్, రాచర్ల నారాయణ స్వామి, కే.బి.హెచ్.రాయుడు సహకారంతో చేంజ్ ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఉచిత వైద్య శిబిరం నందు మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి, అనంతపురం వారిచే బి.పి. షుగర్, ఇ.సి.జి. 2డి ఎకో చేయడం జరుగుతుంది. ఆమోనియా కంటి ఆసుపత్రి, కర్నూలు వారిచే కంటి చికిత్సలు చేసి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మెడికల్ క్యాంపుకు వచ్చు వారు తమ వెంట ఆధార్ కార్డు, 2 కలర్ ఫోటోలు, ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డ్ తీసుకురావాలని, గవర్నమెంట్ ఉద్యోగులు అయితే ఈ.హెచ్.ఎస్ కింద ఉచిత ఆపరేషన్ చేయడం జరుగుతుందని రచర్ల ప్రాణవసాయి, కాశంశెట్టి సుధీర్ పేర్కొన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ : 8498811110, 7995309013.

ఆటపాటలతో ఆనందంగా

## పూర్వ విద్యార్థుల కలయిక



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఆర్ఎస్ కొండాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988వ సం,, లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 37 సంవత్సరాలు తర్వాత ఆదివారం తాడిపత్రి పట్టణంలో ని సాయి తేజ థియేటర్ ఎదురుగా ఉన్న ప్రియతమా గార్డెన్ మినీ ఫంక్షన్ హాల్ లో ఒకే వేదికపై గెట్ టుగెదర్ కార్యక్రమంతో సమావేశమైనట్లు తెలుగు ఉపన్యాసకులు కే గురప్ప తెలిపారు.నేడు వివిధ వృత్తుల్లో, వివిధ రంగాలలో, వివిధ ప్రాంతాలలో, దేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా సుమారుగా 60 మంది ఇక్కడ సమావేశమై పూజ్య గురువుల్ని స్మరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలన్నీ నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగాగడిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం కావించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నందు నివాసమున్న టి. రమేష్ రెడ్డి, సి. శ్రీరామ్ రెడ్డి, హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీ లో పనిచేసే సి.రామేశ్వర రెడ్డి, దుబాయిలో పనిచేసే ఏటూరు పెద్దయ్య, నేదరపేట బాలచంద్రారెడ్డి,ఖతర్ లో ఎయిర్ వేస్ లో పనిచేసే ఇలియాస్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ. గోపాల్, భాస్కర్ రెడ్డి, హైదరాబాదులో డివిజనల్ ఇంజనీరుగా పనిచేసే శ్రీలత రెడ్డి, మంజుల వాణి, అరుణ, వరలక్ష్మి,గౌరి, నాగమని రెడ్డి, సుబ్బారెడ్డి,శ్రీనివాసులు, బాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో రామకృష్ణ



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** మండల కేంద్రం తో పాటు 75 వీరాపురం గ్రామం లోని సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాల కొనసాగింపుగా ఈ నెల 5 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు మరియు 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రామకృష్ణ సోమవారం తెలిపారు. కావున 0 నుండి 6 సంవత్సరాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలు, మరియు పాఠశాల విద్యార్థులు , ఇప్పటి వరకు ఆధార్ నమోదు చేసుకోని చిన్నారులను క్రొత్తగా ఆధార్ నమోదు చేయించాలని , ఇంతకు ముందే పాత ఆధార్ కార్డు ఉన్నవారు మార్పులు, చేర్పులు చేసుకోవాలని ఆయన సూచించారు.కావున అంగన్వాడి కార్యకర్తలు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయం పై పిల్లల తల్లిదండ్రులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎంపీడీఓ తెలిపారు.

వ్యవసాయ, ఉపాధి కూలీలకు

## వడదెబ్బ తగలకుండా అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ, ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య బోధకులు ఎస్ఎండి షఫీ తెలిపారు. సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడి గ్రామంలో వ్యవసాయ, ఉపాధి కూలీలకు ఆరోగ్య బోధకులు ఎస్ఎండి షఫీ వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట ఎండలో తిరగరాదని సూచించారు. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నల్లటి దుస్తులు ధరించరాదని, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని, కాలికి చెప్పులు, తలపుటోపి లేకుంటే తలపాగా ధరిస్తే మేలన్నారు. ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తల తిరగడం, నీరసం జ్వరం, నాలుక ఎండిపోవడం,



స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చెట్టు నీడకు తరలించి ప్రథమ చికిత్స అందించి, ఆసుపత్రికి తరలించాలని గుర్తు చేశారు. వేసవికాలంలో తమ ఇళ్లలో అందుబాటులో ఉన్న ద్రవపదార్థాలు బాగా తీసుకోవాలి, పుచ్చకాయ, కొబ్బరి బోండం లాంటి అధిక నీరు కలిగిన వాటిని తీసుకుంటే కాస్త ఉపశమనంగా ఉంటుందని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం వడదెబ్బ సంబంధించి కరపత్రాలు గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, ఆశాలు పాల్గొన్నారు.

## పిఆర్సిని ప్రకటించాలని ఏపిటీఎఫ్ ధర్నా



**గుత్తి, మేజర్ న్యూస్ :** పిఆర్సిని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని ఏపిటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఏపిటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాల న్నారు. బకాయిపడ్డ డిఎలు ఇవ్వాలన్నారు. పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఐఆర్ మంజూరుపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటీఎఫ్ నాయకులు దేశాయ్ నాగరాజు, ఆదినారాయణ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెరువు కట్ట వద్ద ఉన్న జగనన్న కాలనీ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన రమేష్ తన వదిన భీమక్క అనారోగ్యానికి గురి కావడంతో గుంతకల్లులో వైద్య పరీక్షల కోసం ద్విచక్ర వాహనంలో కలిసి వెళ్లారు. వైద్య చికిత్సల అనంతరం స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా గుత్తి నుంచి గుంతకల్లు వైపు వెళ్లే ఆటో ఢీకొంది. ప్రమాదంలో రమేష్, భీమక్క లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కమ్మూరులో నేడు పెద్దమ్మ మారెమ్మ గ్రామ దేవత పరస..



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధి లోని కమ్మూరు గ్రామం నందు గ్రామ దేవతలైన పెద్దమ్మ మారెమ్మ పరస ను గ్రామ పెద్దల గ్రామ సర్పంచ్, చిన్న రంగారెడ్డి ప్రజల ఆధ్వర్యంలో నేడు మంగళవారం ఘనం గా నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ కమ్మూరు గ్రామం నందు గత 31 సంవత్సరాల నుండి గ్రామదేవతలైన పెద్దమ్మ మారెమ్మ పరుసను గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని అన్నారు, శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆదివారం నవగ్రహాల పూజ హోమగుండం ప్రత్యేక పూజ కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేయించి అందజేసి ఉదయం నుండి సాయంత్రం దాకా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, అలాగే సోమవారం రాత్రి పరుసు సందర్భముగా పౌరాణిక నాటకములు ఏర్పాటు చేసి మంగళవారం ప్రతి ఇంటి నుండి బోనాలుతో బయలుదేరి పెద్దమ్మ మారెమ్మకు బోనాల సమర్పిం చి, ఆ తర్వాత అమ్మవారికి మొక్కులు భక్తులు తీర్చుకుంటారు అని అన్నారు, అలాగే ముత్యాలమ్మ గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు ప్రత్యేక అభిషేకాలు అమ్మవారికి సమర్పించి ఎస్సీ కాలనీ ప్రజలు బోనాలతో వెళ్లి అమ్మవారికి సమర్పించారని తెలియజేశారు, ఈ కార్యక్రమం పెద్దలు పూర్వకాలం నుండి ఆనవాయితీగా పెద్దమ్మ మారెమ్మ పర్సును గ్రామ ప్రజలు కలిసికట్టుగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కమ్మూరు గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న రంగారెడ్డి, మాజీ సర్పంచ్ పెనకచర్ల ఎర్రి స్వామి విలేకరులకు తెలియజేశారు. అమ్మవారి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుండే కాక కూడేరు మండల వ్యాప్తంగా భక్తులు వేలాదిగా తరలి వస్తారని వారు తెలియజేశారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ ఖాతా పునరుద్ధరించాలి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు విదేశాల నుంచి వచ్చే నిధుల ఖాతాను కేంద్ర ప్రభుత్వం ఉన్నఫలంగా నిలిపివేయడం సరికాదని, ఆర్‌డిటిఎఫ్‌సిఆర్ఏను వెంటనే పునరుద్ధరించాలని ఎమ్మార్పీఎస్, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిసి రవీంద్ర డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సంబంధిత వినతి పత్రాన్ని నాయకులు రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాల కాలంగా ఆర్ డి టి అనంత జిల్లాతో పాటు కర్నూల్, కడప జిల్లాలో గ్రామీణులు, అడుగు వర్గాల బాగు కోసం విద్య, వైద్యం, గృహ నిర్మాణం లాంటి ఎన్నో రకాల సేవలు అందించినట్లు గుర్తు చేశారు. విద్యాపరంగా ఎంతోమంది పేద విద్యార్థులకు తన వంతు తోడ్పాటు అందించి, వారిని డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ఆర్ డి టి తన వంతు సామాజిక సేవలు అందించడంలో ప్రభుత్వాలతో ఎంత మాత్రమూ తీసి పోలేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రేపు సర్వసభ్య సమావేశం

కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో రేపు బుధవారం 16వ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కూడేరు జడ్పీ టిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. మండల స్థాయిలోని అన్ని శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు వారి శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలు తయారు చేసుకొని హాజరుకావాలని తెలిపారు.

## వైకాపా విద్యార్థి విభాగం ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా సాకే పురుషోత్తం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన సాకే పురుషోత్తం ఎంపికయ్యారు. సోమవారం సాకే పురుషోత్తం విలేకరులతో మాట్లాడారు. పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నందుకు మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పార్టీ విద్యార్థి విభాగం ప్రతినిధిగా తన ఎంపికకు కృషి చేసిన యువనేత ప్రణయ్ రెడ్డికి రుణపడి ఉంటానని సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, విద్యార్థుల కోసం, వారి సమస్యలను పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని సాకే పురుషోత్తం తెలిపారు

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు

**న్యాయం చేయాలని తహసిల్దార్ కు విన్నవించిన ఆర్టీసీ ఉద్యోగులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** న్యాయ సమ్మతమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, గత ఆరు నెలలుగా వివిధ పద్ధతుల్లో పోరాటాలు చేసినప్పటికీ, పరిష్కారానికి చొరవ చూపకపోగా, ఆర్టీసీ యాజమాన్యం తమపై కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించిందని, ఈవిషయాన్ని జిల్లా అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎంయుఏ ఆర్టీసీ ఉద్యోగులు సోమవారం తహసిల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. మండల మెజిస్ట్రేట్ అయిన మీకు మా సమస్యలను విన్నవించుకుంటున్నామని, న్యాయమైన మా డిమాండ్ల పరిష్కారానికి మీ వంతుగా కృషి చేయాలని తహసీల్దార్ ను కోరినట్లు ఎన్ ఎం యు ఏ డిపో కార్యదర్శి హెచ్.టి. స్వామి తెలిపారు. ఇందుకు తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షులు ఎం.ఎం.డి .షఫీ, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి నాయక్ , డిపో అధ్యక్ష , కార్యదర్శులు జిలాన్ , తిప్పేస్వామి , గ్యారేజ్ అధ్యక్షులు దాదు పీరా, సిసిఎస్ డెలిగేట్ నాగ రాజు, ట్రెజరర్ యోగేంద్ర కుమార్, సీని యర్ నాయకులు ఎస్ఎంకే నాయక్, ఈశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, జివిల్ రామాంజి , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో జంబుకేశ్వరుడు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని కోటలో వెలిసిన స్వయంభు జం బుకేశ్వరుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చా డు. సోమవారం రోజున అష్టమి మరియు ఆశ్లేష నక్షత్రం కలిసిరావడంతో పురోహితులు రామకృష్ణ ఉదయం 5 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన గావించి, మూలవిరాట్ పై వెండి మారేడు బిల్వపత్ర దళాలతో విశేషంగా ఆలంకరించి మంగళ నైవేద్యాలు గావించారు. విశేష అలంకరణ గావింపబడిన స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో ప్రతిధ్వనించింది.

## మద్యం దుకాణంలో చోరీ

**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో ఉన్న ఎస్వీఎస్ వైన్స్ అనే మద్యం దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. దుకాణ భవనం పై కప్పుకు దుండగులు కన్నం వేశారు. లోనికి చొరబడి సీసీ కెమెరాలు సంబంధించిన కేబుల్ ను తొలగించారు. దుకాణంలో ఉన్న దాదాపు రూ.70వేలు విలువచేసే మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం దుకాణం తెరిచిన సిబ్బంది జరిగిన చోరీను గ్రహించారు. నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై కె.సురేష్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అదేవిధంగా మండలంలోని లచ్చానిపల్లి గ్రామంలో సోమవారం రమేష్ అనే వ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరవడి 3తులాలు బంగారు అపహరించినట్లు బాధితులు పోలీసులు పిర్యాదు చేశారు. ఈ సంఘటన పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## సబ్సిడీ ధరలకే వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

**మండల వ్యవసాయ అధికారి విజయకుమార్**



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం లో గత ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో పలు రైతు సేవ కేంద్రాల పరిధిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో వ్యక్తిగత వ్యవసాయ పరికరాల కొరకు రైతులు చేసిన పలు విజ్ఞప్తుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని అన్నిమండలాలకు వ్యవసాయ వ్యవసాయ శాఖ మరియు అగ్రోస్ సంస్థ ఉమ్మడి ఆజమాషీ ద్వారా రైతులకు యంత్ర పరికరాలను మంజూరు చేసింది అని వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. సుమారు 5 లక్షల విలువైన 30 వ్యవసాయ యంత్ర పరికరాలు అనగా గొర్రు, గుంటకలు,9 మరియు 5 మడకలు, బోదుల గుంటకలు,బూమ్ స్ప్రేయర్లు, హోండా హెచ్ టి పి, పవర్ స్ప్రేయర్ల కు దరఖాస్తు చేసిన మండల రైతులకు అందచేయడం జరిగింది అని తెలిపారు . ఇప్పేరు రైతు సేవా కేంద్ర పరిధిలోని నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన శివ శంకర్ మరియు శ్రీమతి లక్ష్మిదేవి లకు హోండా కంపెనీ హెచ్ టి పి స్ప్రేయర్లను అందజేయడం జరిగినదిఅని ఈ స్ప్రేయర్ మొత్తం ఖరీదు 43350/- రూపాయలు కాగా అందులో 50% సబ్సిడీ అంటే సగం ధరకే అనగా ,21675/- రూపాయలకే అందజేయడం జరిగినది అని తెలిపారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్,వి హెచ్ ఏ రాజకుమార్, లబ్దిదార రైతులు పాల్గొన్నారు.

## నేడు ఏపీ ఈసెట్ పరీక్ష...

**హాజరుకానున్న 35,187 మంది అభ్యర్థులు..**

**110 పరీక్ష కేంద్రాల్లో సకల ఏర్పాట్లు...**

**నియమ నిబంధనలు పలు సూచనలు వెల్లడించిన ఏపీ ఈసెట్ చైర్మన్, జేఎన్టీయూఏ విసి ఆచార్య సుదర్శన్ రావు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి అధ్వర్యంలో జేఎన్టీయూ అనంతపురం నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్ 2025 పరీక్ష మంగళవారం జరుగుతుందని విశ్వవిద్యాలయ ఉపకులపతి, ఏపీ ఈ సెట్ 2025 చైర్మెన్ ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, కన్వీనర్ ఆచార్య బి. దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నియమ నిబంధనలు వెల్లడించారు. ఏపీ ఈసెట్ 2025 పరీక్షకు దరఖాస్తు స్వీకరణ 28 వ తేదిన ముగుసినదని, మొత్తం 35,187 దరఖాస్తులు అందాయని వారు తెలిపారు. మొత్తం 110 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, అందులో 01 హైదరాబాద్ లో ఏర్పాటు చేశామని వారు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు క్రింద సూచనలను తప్పక పాటించవలసినదిగా వారు కోరారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రం లోనికి ఉదయం 7.30 గం,, నుండే (ఉదయపు సెషన్ అయిన 9.00 గం,, నుండి 12.00 గం,, పరీక్షకు) అలాగే మధ్యాహ్నం 12.30 నుండి, (మధ్యాహ్నపు సెషన్ 2.00 నుండి 5.00 గం,, పరీక్షకు) అనుమతింప బడతారు. ఒక నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులు పరీక్షా హాలు లోనికి అనుమతింప బడరు. అనగా ఉదయపు సెషన్ లో 9.00 గం,, తరువాత, మధ్యాహ్నపు సెషన్ లో 2.00 గం,, తరువాత పరీక్షా హాలు లోనికి అభ్యర్థులు అనుమతింప బడరు. అందువలన అభ్యర్థులు అసౌకర్యానికి గురికాకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని వారు సూచించారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు హాల్ టికెట్, డౌన్ లోడ్ చేసిన దరఖాస్తు ఫారం, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, ఐడింటిటి కార్డు తీసుకు వెళ్ళాలి. పరీక్షా కేంద్రం లోనికి క్యాలుకులేటర్, సెల్ ఫోన్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరములు అనుమతింప బడవు. అభ్యర్థులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని, ఇబ్బందులకు గురికాకుండా, సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

## వివిధ హాకీ అకాడమీలకు ఎంపికైన సనప విద్యార్థులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా సనప గ్రామానికి చెందిన ముగ్గురు హాకీ క్రీడాకారులు వివిధ హాకీ అకాడమీ లకు ఎంపికయ్యారు. లక్ష్మీ భోపాల్ లోని జాతీయస్థాయి హాకీ అకాడమీ కు, స్వీటీ హైదరాబాదులోని స్పోర్ట్ అథారిటీ అఫ్ ఇండియా అకాడమీకి, మంజూషా ఎస్ఆర్ఎం చెన్నైకు ఎంపికైన ట్లు సనప హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యా యులు గట్టు నాగరాజు తెలిపారు. లక్ష్మీ ప్రస్తుతం కర్నాటకలోని మడికెర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్లో శిక్షణ పొందుతుంది. స్వీటీ,మంజుష ఆర్.డీ.టీ హాకీ అకాడమీ అనంతపురం లో శిక్షణ పొందుతున్నారు (వీరు ముగ్గురు సనప హైస్కూల్లో 6వ - 8వ తరగతి వరకు చదివినారు) జాతీయస్థాయి హాకీ అకాడమీకి ఎంపికైన క్రీడాకారులు మున్ముందు అంతర్జాతీయ హాకీ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు ఎంపికయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గట్టు నాగరాజు తెలిపారు. కుగ్రామమైన సనప నుంచి జాతీయ హాకీ అకాడమీకి ఎంపికైనందుకు సనప గ్రామస్తులు హాకీ క్రీడాకా రిణి లక్ష్మి, స్వీటీ, మంజూషా కు అభినందనలు తెలియజేశారు.

## మెరుగైన పాలన అందించడమే మా లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రిసర్వేల వల్ల గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపినట్టు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక కి వచ్చిన ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత అధికారులు వీలైనంత వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, స్థానిక తాసిల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో సాల్మన్ రాజ్,వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవన ప్రారంభోత్సవం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ సోమవారం నూతన బ్యాంకు భవన ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, సర్పంచ్ గంగప్ప, చీఫ్ మేనేజర్ శ్రీహరి, సీనియర్ మేనేజర్ ధనుంజయ, స్థానిక మేనేజర్ శ్రీనివాసులు, ఫీల్డ్ ఆఫీసర్ ఉత్తం మోరి , బ్యాంకు సిబ్బంది బాలాజీ నాయక్, పుల్లయ్య, బసవరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ శ్రీహరి సీనియర్ మేనేజర్ ధనంజయ మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసులు ఫీల్డ్ ఆఫీసర్ ఉత్తమ్ మోరి క్యాషియర్ బాలాజీ నాయక్ ,మురడి ఎంపిటిసి గంగాధర సర్పంచ్ గంగప్ప రాయదుర్గం యూనియన్ బ్యాంక్ మేనేజర్లు పుల్లయ్య ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో శివపురాణం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయం నందు గత రెండు నెలలుగా శివపురాణ చదివే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుండేది. శివపురాణం చివరి ఘట్టం సోమవారంతో ముగిసిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి వారికి సోమవారం విశిష్ట పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి శ్రీ శివపురాణం చదివిన భక్తులకు సన్మాన కార్యక్రమం మరియు దేవాలయంకు వచ్చిన మహిళాల భక్తులకు రవిక, పసుపు కుంకుమ పంపిణీ కార్యక్రమం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. సోమవారం అన్నదాన కార్యక్రమం దాతలుకుమ్మరి గంగాధర, మద్దిలేటి వెంకటేశ్వరరెడ్డి , కార్యక్రమాల అనంతరం భజన కార్యక్రమం ఉంటుందన్నారు, . పై కార్యక్రమాలు అన్ని శ్రీ మంజునాథ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు.

## కష్టకాలంలో పార్టీకి అండగా ఉండి కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం : వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పార్టీకి కష్టపడి ఎవరైతే అండగా ఉంటారో అలాంటి ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటామని వారికి గుర్తింపు లభిస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా కనేకల్ మండలం పూలచెర్ల సురేష్ కుమార్ కనేకల్లు వైసీపీ మండల నాయకులు పూలచెర్లతో కలిసి రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మరెన్న, మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రచ్చుమర్రి హళ్ళి నాగరాజు పరశురామ్, ఎర్రిస్వామి, శ్రీకాంత్, ఈశ్వర్, సూరి, విష్ణు పాల్గొన్నారు.

## శింగనమల రైతన్నలకు విచిత్ర సమస్య..

### రైతుసేవా సిబ్బందికి నచ్చితేనే పంటనష్టం పరిశీలిస్తారా...?




శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల పంచాయితీలో శ్రీరంగరాయల చెరువు ఆయకట్టు కింద వరి పంటసాగు చేసిన రైతన్నలకు విచిత్ర సమస్య వచ్చి పడిందని పలువురు రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం ఈదురు గాలులకు వరిపంట నేలమట్టమైంది. పడిపోయిన పంటను పరిశీలించి నష్టం అంచనా వేసి పంపించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వ్యవసాయశాఖకు ఆదేశాలు జారీ చేశారు.అయితే శింగనమల పంచాయితీలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిగా పనిచేస్తున్న ఓ అధికారిణి నామమాత్రంగా పరిశీలించి రెండు మూడు చోట్ల ఫోటోలు దిగి మమః అనిపించారని రైతన్నలు విమర్శిస్తున్నారు. రైతుసేవా కేంద్రంలో పనిచేస్తున్న అధికారిణి తనకేమి పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోప ణలు విన్పిస్తున్నాయి.మండల వ్యవసాయ అధికారి వెంటనే స్పందించి రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతన్నల ఆవేదనను పట్టించు కోవాలని పంటనష్టంను పూర్తి స్థాయిలో విచారణ చేయాలని ఆయకట్టు రైతన్నలు కోరుతున్నారు.వరిపంట పడిపోయిన రైతులను గుర్తించి పంటనష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించాలని ఆయకట్టు రైతన్నలు వేడుకొంటున్నారు.

## షర్మిల పర్యటనను విజయవంతం చేద్దాం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి పిలుపు**

**జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం**

**11న షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు**



అనంతపురం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతంగా చేద్దామని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జిల్లాకు ఆమె విచ్చేస్తున్నారని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో పర్యటించనున్న ఆమె అందులో భాగంగా జిల్లాకు విచ్చేస్తారని తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షుడు వై.మధు సుధన్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురానికి 11న కాంగ్రెస్ ఏ.పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రాక పై నిర్వహించిన ప్రెస్ మీట్ సమావేశంలో.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి సాకే శంకరయ్య, ఫిరోజ్ అలీ ఖాన్, ఆలం, నవాజ్, సోనియా శీనా, జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, శివ ప్రసాద్, అనంతపురం నగర కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి, గుంతకల్ నగర అధ్యక్షులు మహేంద్ర, సెట్టూరు మండల కన్వీనర్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ రామాంజనేయులు, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు ఓబులేసు, నగర అధ్యక్షులు రాము యాదవ్, రాయదుర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, జోసెఫ్, అనంతపురం యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు గోగుల మూర్తి, ఉరవకొండ వడ్డే సీనా, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్లు మంజూరు



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు 12 ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ వైర్లు మంజూరైనట్లు ట్రాన్స్ కో ఏఈ మధుసూదన్ రావు పేర్కొన్నారు. పట్టణంలోని పలు కాలనీలలో సోమవారం నూతన వైర్లును విద్యుత్ స్థంభాలకు అమర్చేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పట్టణ పర్యటనలో ఎక్కడెక్కడ విద్యుత్ అంతరాయాలు ఉన్నాయో గుర్తించి ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు కొత్త ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ వైరు మంజూరైందన్నారు. ఈ నూతన ట్రాన్స్ ఫార్మర్లు, ఏర్పాటు, కొత్త విద్యుత్ వైర్లు అమర్చేందుకు పట్టణంలో అక్కడకక్కడ విద్యుత్ నిలి పివేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.




# ప్లాస్మా అకాడమీ టు కాలేజ్ వినూత్న సంచలనం..

**ఇంటర్ విద్య విధానంలో నూతన అధ్యాయం...**

**ట్యూషన్ పాయింట్‌గా స్థాపించబడి కళాశాల స్థాయికి ఎదిగిన వైనం..**

**మూడు ఎకరాల సువిశాల స్థలంలో కళాశాల బాలికలకు హాస్టల్ సౌకర్యం..**

**కరవు జిల్లా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం...**

**ప్లాస్మా కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర బాబు**



G. AKSHAY REDDY
IIT - JEE MAINS (99.310)

అనంతపురం మేజర్ న్యూస్ : 2016లో ఒక చిన్న ట్యూషన్ పాయింట్‌గా ప్రారంభమైన ప్లాస్మా ప్రస్థానం అనంత విద్యారంగంలో వినూత్న సంచలనంగా మారింది. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ ఎంత కీలకమైన దశ ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి దశలో విద్యార్థులను సరైన దారిలో పెట్టడమే కాకుండా తమ భవిష్యత్తును నిర్దేశించుకునే విధంగా ప్లాస్మా విద్య ప్రణాళికతో ముందుకెళ్తోంది. ప్లాస్మా అకాడమీ అధినేత నాగేంద్రబాబ ుఅనంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్న సంకల్పంతో ప్లాస్మా అకాడమీని కళాశాలగా రూపాంతరం చేయాలని సంకల్పించారు. అనంతపురం బెంగళూరు హైవే ఎస్సార్ ప్రైమ్ స్కూల్ వద్ద సువిశాలమైన మూడు ఎకరాల విస్తీర్ణంలో ఆటస్థలంతో కూడిన కళాశాలను ఏర్పాటు చేస్తున్నారు. బాలికలకు హాస్టల్ వసతి కూడా కల్పించడం విశేషం. ఈ సందర్భంగా నూతన ప్లాస్మా కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రబాబు మాట్లా డుతూ... విద్యతోపాటు క్రమశిక్షణ విలువలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చే సంస్థగా ప్లాస్మా కళాశాల నిలుస్తుందనడంలో సందేహమే లేదన్నారు. ముఖ్యంగా నీట్, ఐఐటి ఫౌండేషన్ లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ వారి సందేహాలకు సరైన సమాధానాలు ఇచ్చేందుకు ప్రతి క్లాస్ రూమ్ లో 40 మంది విద్యార్థులకు మించి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అప్పుడే విద్యార్థులపై తమ అధ్యాపకులు పూర్తి దృష్టి సాధించగలిగి, అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఒత్తిడి లేని విద్యను అందించడంతో పాటు.. విద్యార్థుల స్థాయిలో ఆలోచించి వారి అనుమానాలను నివృత్తి చేయడం జరుగుతుంద న్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాటిలేని మేటి విద్యార్థులుగా ప్లాస్మా అనంత విద్యార్థులను తీర్చి దిద్దడంతో పాటు వారి తల్లిదండ్రుల కలలను కూడా సాకారం చేస్తుందన్నారు. ఈ తొమ్మిదేళ్ల ప్రస్థానంలో ప్లాస్మా ఎందరో ఇంజనీర్లను డాక్టర్లను తయారు చేసిందన్నారు. ఇప్పుడు పూర్తిస్థాయి కళాశాలగా ఆవిర్భవించడం తో ఆ సంఖ్య మరింత పెరుగుతుం దని ప్రిన్సిపల్ నాగేంద్రబాబు స్పష్టం చేశారు. అడ్మిషన్లు ప్రారంభం కాబోతున్నాయని, 9392915423, 9948403239 నంబర్లను సంప్రదించాలని కోరారు.






## పద్మభూషణుడికి ఘనంగా పౌర సన్మానం...

▸▸ మొదటి పేజీ తరువాయి

హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత లు బాలయ్యను రాజకీయంగా, సినిమా రంగానికి హిందూపురం మ్మెల్యేగా చేసిన సేవలను కొనియాడారు. హిందూపురం నియోజకవర్గాన్ని నందమూరి నియోజకవర్గంగా తీర్చిదిద్ది, నందమూరి పురంగ మార్చిన ఘనత బాలకృష్ణ కే దక్కుతుందన్నారు. సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నప్పటికీ నిత్యం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచన చేసే గొప్ప వ్యక్తి బాలకృష్ణ అన్నారు. సినీరంగంలో, రాజకీయ రంగంలో తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలను నందమూరి బాలకృష్ణ చేపట్టారన్నారు. అటు సినీ రంగంలో... ఇటు రాజకీయ రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ తన తల్లి పేరుతో స్థాపించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆసుపత్రి చైర్మన్ గా ఉంటూ ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారన్నారు . మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాలకృష్ణ సినిమా డైలాగులతో అదరగొట్టారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డు బాలయ్యకు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇది కేవలం బాలయ్య కు వచ్చిన అవార్డు కాదని ప్రతి ఆంధ్రుడికి దక్కిన గౌరవం అన్నారు. బాలయ్య ఒక శక్తి కాదు ఒక వ్యవస్థ అన్నారు. ఎవరైనా ఒక రంగంలో రాణించాలంటే చాలా కష్టం. అలాంటిది బాలకృష్ణ అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంతో పాటు సేవారంగంలో సైతం రాణిస్తున్నారని కొనియాడారు. బాలకృష్ణ 1974 నుంచి ఇప్పటి వరకు 51 ఒక్క సంవత్సరాల సినీ రంగంలో సాంఘిక, జానపద, పౌరాణిక ఇలా అన్ని రంగాల్లో విలక్షణ నటుడిగా నటించడంతోనే బాలకృష్ణ పద్మభూషణుడు అయ్యాడన్నారు. అనంతరం వేలాదిమంది అభిమానుల



నడుమ పద్మభూషణుడు నందమూరి బాలకృష్ణ దంపతులకు హిందూపురం పట్టణం తరపున సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రావిళ్ళ లక్ష్మి గ్రీన్ పార్క్ నాగరాజు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్ దంపతులు, హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్లు, అభిమానుల సంఘం నాయకులు, టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు, జనసేన, బిజెపి నాయకులు జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర ,వీరయ్య ,బాలాజీ హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవీనహళ్లి ఆనంద్, హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నారాయణరెడ్డి ,9వ వార్డ్ కౌన్సిలర్ దుర్గా మంజుల, లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప, సీనియర్ నాయకులు మంగేష్, ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, మారుతి ప్రసాద్, రామాంజనమ్మ, అమర్నాథ్ ,బాచి,డైమండ్ బాబా, ప్రెస్ వెంకటేష్, చింటూ, భార్గవ్, వెంకటాపురం అభి, బిసి సెల్ నాయకులు దుర్గా నవీన్, నాలుగవ వార్డు ఇన్చార్జ్ అశోక్ కుమార్ ,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వేలాదిమంది అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## హెచ్ఎల్సీ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు. : ఏఈ



నార్పల,మేజర్ న్యూస్ : మండలంలో కొంతమంది రైతులు హెచ్ఎల్సీ కాలువ భూమిని కూడా ఆక్రమిస్తున్నారని ఇది సరైన పద్దతి కాదని హెచ్ఎల్సీ ఏఈ శ్రీనివాసులు తెలియజేశారు. మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో హెచ్ఎల్సీ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో 72 నుంచి 96 వరకు దాదాపు సుబ్బరాయసాగర్ వరకు 24 కిలోమీటర్లు ఆయకట్టును హెచ్ఎల్సీ కాలువను సాగునీటి సంఘం అధ్యక్షులు గవ్వల పరంధామతో కలిసి పరిశీలించినట్లు తెలియజేశారు.హెచ్ఎల్సీ కాలువకు ఇరువైపులా రైతులు ఎవరైనా కాలువ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పరిశీలనలో హెచ్ఎల్సీ భూమిని ఆక్రమించిన కొందరు రైతులను గుర్తించామన్నారు. తుంపెర పరిధిలో ఎన్ . వెంకటరామిరెడ్డి,ఎన్ .లక్ష్మిరెడ్డిలు హెచ్ఎల్సీ కాలవ భూమిని ఆక్రమించారని, ఆక్రమించిన వారికి వారం రోజులు గడువు ఇస్తున్నామని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల ఎవరైనా అలా ఆక్రమించి ఉంటే ముందుగానే అప్రమత్తమై కాలువ స్థలాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్సీ ఏఈ శ్రీనివాసులు, సాగునీటి సంఘం అధ్యక్షులు గవ్వల పరంధామ, హెచ్ఎల్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులకు భూ పంపిణీ చేయాలని డిఆర్వోకు వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా భూమిలేని నిరుపేద దళితులకు భూ పంపిణీ చేయాలని సోమవారం బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలోని శిరిడి సాయి బాబా కళ్యాణ మండపంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ మలోలాకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ సి తిరుపాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనీ అత్యంత కరువు జిల్లా అనంతపురంలో జిల్లాలో దళితుల జనాభా ఎక్కువగా ఉన్నారని, ఎన్నో కుటుంబాలకు సాగు భూమి లేక...సరైన ఉపాధి అవకాశాలు లేక జీవనోపాధికై ఇతర ప్రాంతాలకు వలసలు వెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి కేటాయించి దళితుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోలురు బండారు, కొల్లాయప్ప, అధ్యక్షులు లింగమయ్య, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు కల్పించాలని కూలీల నిరసన



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలో తమకు ఉపాధి హామీ పనులు కల్పించాలని పలువురు ఉపాధి కూలీలు నార్పల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా పలువురు ఉపాధిహామి కూలీలు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ఉపాధిహామి పనులు నిర్వహించడం లేదని తమకు కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈఓఆర్డీ శైలజా రాణి, ఏపీఓ రమేష్ రామారావు కూలీలతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా కూలీలకు అందరికి ఉపాధిహామి పనులు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కూలీలు ధర్నాను విరమించి పనులు వెంటనే కల్పించాలని కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారికి వినతిపత్రం అందించారు.

## టిడిపి నాయకుల ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్యే

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు యాదవ్ ఇంటికి సోమవారం పద్మభూషణ్ అవార్డు గ్రహీత, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, సతీమణి వసుంధర దేవీలు విచ్చేశారు. ఎమ్మెల్యే దంపతులు రాక సందర్భంగా టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగానే నాగరాజు యాదవ్ ఇంటిలో ఎమ్మెల్యే దంపతులు తేనేటి విందు ని స్వీకరించారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే బాలకృష్ణను గజమాల వేసి, దృశ్యాలువ ఒక కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.



## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకండి : ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 70, పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారు లు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు.




వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ తో పాటు డీఎస్పీలు విజయకుమార్, ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

## సీని హీరో ఎమ్మెల్యే బాలకృష్ణకు పద్మభూషణ్ దక్కడం మనందరి అదృష్టం

### - బాలయ్యను సన్మానించిన మాజీ ఎమ్మెల్యేఈరన్న

మడకశిర,మేజర్ న్యూస్: సినీ హీరో,హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి పద్మ భూషణ్ దక్కడం మనందరి అదృష్ట మని మడకశిర మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న తెలిపారు. హిందూపురం పట్టణంలోని ఎంజిఎం గ్రౌండ్ లో ఆదివారం నిర్వహిం చిన పద్మ భూషణ్ అవార్డును అందుకున్న శుభ సందర్భంగా బాలయ్యను మాజీ ఎమ్మెల్యే ఈరన్న మర్యాద పూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలియజేసారు. అనంతరం బాలయ్యకు ఆయన.శాలువా కప్పి,గులాబీ పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, సినీ రంగంలోనే కాదు హిందూ పురం ఎమ్మెల్యేగా ప్రజా రంగంలో కూడా నందమూరి బాలకృష్ణ ఒక లెజెండ్ నని అయన కొనియాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం నియోజకవర్గానికి నందమూరి కుటుంబానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలతో ఆ కుటుంబానికి ఉన్న అనుబంధం అభిమానం, ఆప్యాయత అనురాగం ప్రేమ మరువలేనిదన్నారు. నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యే గా



హ్యాట్రిక్ హీరో గా నిలిచారన్నారు. నందమూరి కుటుంబ హిస్టరీని చరిత్రలో ఎవరు తిరగరాయలేరన్నారు. నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో ఎన్నో మంచి చలనచిత్రాలను సమాజానికి అందించార న్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట మడకశిర మాజీ ఎంపీపీ ఆదినారాయణ కలసి పద్మ భూషణ్ అవార్డు గ్రహీత బాలకృష్ కు పాదాభివందనం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆక్రమణకు గురైన వంక పోరం భూమిని స్వాధీనం చేసుకోవాలి

### - కోర్టులో పిల్ వేసిన జై జన జాగృతి సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపాన రాజహంస టవర్స్ ఎదురుగా ఉన్న వంక పరంబోకు భూమి సర్వే నెంబర్ 94 లో 2.52 ఎకరాల స్థలంలో 1997 అప్పటి పదవి విరమణ పొందిన తహసిల్దార్ నకిలీ పట్టాలు ఇచ్చారని. దీంతో దాదాపు వందమంది ప్రభుత్వ స్థలంలో దర్జాగా భవంతులు నిర్మించుకున్నారని జన జాగృతి సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి సోమవారం పత్రిక మూలంగా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారులకు అన్ని విషయాలు తెలిసినా ఏమి తెలియనట్లు వ్యవహరించారన్నారు. ప్రభుత్వ వంక పోరంబోకు స్థలంలో నిర్మించుకున్న ఇళ్లను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు దృష్టి సారించకపోవడంతోనే ప్రభుత్వ వంక పరంబోకు భూములను కొంతమంది సెంటు రూ .10 లక్షలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. కబ్జాకు గురైన వంక పోరంబోకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జన జాగృతి సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి కోర్టులో పిల్ వేసినట్లు ఆయన తెలిపారు.

## కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అందజేయాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆశా వర్కర్స్ ను కార్మికులు గా గుర్తించి,కనీస వేతనం 26 వేలు అందజేయాలని, ఇందుకోసం ఈనెల 20వ తేదీన సమ్మె చేస్తున్న నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల జిల్లా యూనియన్ నాయకులు తో కలిసి ఆమెకు వినిత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, నియామకాలు ప్రభుత్వ మే చేపట్టాలనీ,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్స్ సాధన కై కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఈనెల 20 తేదీ న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లా లోని ఆశాలందరూ పాల్గొంటామని తెలియజేస్తూ సమ్మె నోటీసు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు బి.సాంబశివ జిల్లా అధ్యక్షురాలు త్రివేణి, జిల్లా నాయకులు గాయిత్రి,గంగులమ్మ, నాగలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి

### - మీ ఆదరణ మరవలేనిది - ఎమ్మెల్యే కందికుంట

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కార్యకర్తలే పార్టీకి బలమని వారికి అండ గా ఉంటూ.. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని గీతా మందిరం యందు సోమవారం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యం లో ఘనంగా స్వాగతం పలికారు.ప్రజలు నుండి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంరక్షణ, రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తుందని, గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు ఒక తాటి పైకి వచ్చి



సమస్యలు వాటి పరిష్కారం కొరకు చర్చించి కలిసి ఉన్నప్పుడే అందరికీ న్యాయం జరుగుతుం దన్నారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే మూలమని, అధి కారంలో లేనప్పుడు కూడా మండల ప్రజల ఆదరణ మరవలేనిది అన్నారు. సమస్య అని తెలిస్తే కొద్ది గంటల్లోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఘనత మన ప్రభుత్వాన్నిదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల నాయకులు. కార్యకర్తలు. అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి పాలనంతా కబ్జాలు, దోపిడీ దౌర్జన్యాలే!!

-కమిషన్ల రాజ్యాలు ప్రజలే బుద్ధి చెప్పారు
-వైసీపీ నాయకులపై బిజెపి నాయకులు ఫైర్



**ధర్మవరం మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాలనంత కబ్జాలు దోపిడీలు దౌర్జన్యాలు కమిషన్ల తోనే సాగిందని దీంతో ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్పారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకుల పై బీజేపీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వారి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కూటమి ప్రభుత్వం పట్ల అవమానకరంగా వ్యవహరిస్తూ బురద చల్లే ప్రయత్నాలు చేస్తుండటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు గొట్లూరు చంద్ర, లీలావతి, పోతుకుంట రాజు, చంద్రమౌళి, డోలా రాజా రెడ్డి, నబి రసూల్ తదితరులు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో గత ప్రభుత్వ కాలంలో తాగునీటి కొరత, మురుగునీటి పారుదల సమస్యలు, రహదారి మరమ్మతుల తడబాటు, పౌరసదుపాయాల్లో తీవ్ర లోపాలు వాస్తవంగా ప్రజలు ఎదుర్కొన్న సమస్యలని గుర్తు చేశారు. ఈ అవినీతి పాలనకు ప్రధాన బాధ్యుడు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డే నన్నారు. అలాగే ధర్మవరం చెరువును కబ్జా చేసి, చెరువు కింద ఉన్న మాగాను నిర్లక్ష్యం చేసి, అక్కడి రైతుల పొట్టను గండిపెట్టిన ఏకైక నాయకుడు కేతిరెడ్డి అని ఆరోపించారు. కేతిరెడ్డి అతని అనుచరులు అలీబాబా 40 దొంగలు మాదిరి దందాలు చేశారని,తెలిపారు. సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో తాగునీటి సమస్యలపై అమృత్ పథకం ద్వారా శాశ్వత పరిష్కారం మురుగునీటి పారుదల పనులకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా నిధుల కేటాయింపులు జరపడం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణ అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.100 కోట్ల మంజూరు మున్సిపాలిటీకి నిధుల మంజూరు, పారదర్శక పాలన నిరుద్యోగులకు జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు, అనారోగ్య అభాగ్యులకు సీఎంఆర్ నిధుల అందించడం, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అవినీతి లేకుండా, నైతిక విలువలతో పరిపాలన సాగిస్తోందని, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రమౌళి, వీరనారప్ప, కావేటి మల్లికార్జున, చిన్న బాలముని, పోతులయ్య, గంగాధర, కుంచేపు నారప్ప, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, భక్తవత్సల నాయుడు, గొట్లూరు అనిల్, వడ్డే శ్రీనివాసులు, బోయ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ విద్యుత్‌సమస్యను తీర్చరా?

-మండల కేంద్రంలో తేలికపాటి గాలి వానకే పవర్ కట్
- తూతూ మంత్రంగా విద్యుత్ అధికారుల చర్యలు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో గత కొన్ని రోజులుగా లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే వేసవికాలం దానికి తోడు విద్యుత్ కోతలు ఎప్పుడు కరెంటు వస్తుందో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లో వోల్టేజ్ సమస్యతో తేలికపాటి గాలి వానకే కరెంటు పోతుంది. తూతూ మంత్రంగా విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్న గత కొంతకాలంగా ఇదే సమస్యతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక నియోజకవర్గ కేంద్రమే కాకుండా ఈ లో వోల్టేజ్ సమస్యతో మండల వ్యాప్తంగా బుక్కచెర్ల ,గాండ్లపర్తి ,కొత్తపల్లి అయ్యవారిపల్లి గ్రామాల ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ సమస్యలు ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో ఇంకెలా ఉంటుం దోనని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు , ఉన్నత స్థాయి అధికారులు విద్యుత్ సమస్యల పైన దృష్టి సారించి పరిష్కరి ంచాలని మండల ప్రజలు కోరు కుంటున్నారు.

# విద్యతోనే భవిష్యత్తు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : విద్యతోనే ఎవరికైనా భవిష్యత్తు ఉంటుందని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను ఇష్టపడి కష్టపడి చదివి ఏ తరగతిలోనైనా ఉత్తీర్ణత సాధించాలని పెనుగొండ ఉపవిద్యా శాఖ అధికారిని పద్మప్రియ పేర్కొన్నారు. సోమవారం గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గోరంట్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని టెన్త్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మరింత ప్రోత్సహించడంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం శేఖర్ సోదరులు నిర్మాత జి.ఎం సురేష్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీఈవో పద్మప్రియతో పాటు సీఐ బోయ శేఖర్ పాల్గొన్నారు. . విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా జిఎం సురేష్ ప్రతిభ పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఈవో పద్మప్రియ, ఎంఈఓ ను జాన్ రెడ్డప్ప, సీఐ బోయ శేఖర్, గోపాల్ బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ గోపాల్, గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత, జి.ఎం సురేష్, సిఐ బోయ శేఖర్, లైబ్రరీ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గుప్తా, రమేష్ గుప్త, రమేష్ నాయక్, ఉపాధ్యాయులు డి.ఎస్. గోపాల్, రామచంద్రప్ప, రామ్మోహన్, అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీరు చాలా ముఖ్యం..

- తక్షణమే సమస్యకు పరిష్కారం చూపండి..
- ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** వేసవికాలం ప్రజలకు నీరు చాలా ముఖ్యమని తక్షణమే సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం పెద్దవడుగూరు మండల కేంద్రం నుండి తాడిపత్రి పట్టణానికి వెళ్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కి లక్షుమ్ పల్లి గ్రామం వద్ద ఒక యువకుడు గ్రామంలో ఎస్సీ కాలనీ నందు గత రెండు రోజులుగా పది ఇళ్లకు నీటి సరఫరా నిలిచిపోయినట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి కాలనీలో నీటి సమస్య గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలకు నీరు చాలా ముఖ్యమని కావున తక్షణమే జి.ఎస్.ఆర్ ద్వారా నీళ్లు అందించాలని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బత్తలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం



- ఇద్దరికి తీవ్ర గాయాలు

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధి, లోని ఎర్రాయిపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బత్తలపల్లి నుండి ఎర్రాయిపల్లి మీదుగా చియ్యేడు గ్రామానికి వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎర్రాయిపల్లి మలుపు వద్ద అనంతపురం నుండి వస్తున్న కారు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో చియ్యేడు గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి మరియు కృష్ణారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఏఎస్ఐ సోమశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన వెంటనే స్పందించి, గాయపడిన వారిని తన పోలీసు వాహనంలో బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# విద్యార్థినికి టీడీపీ నేతల ఆర్థిక సహాయం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మారుతీ నగర్‌కు చెందిన రమ్య అనే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని వెన్నెముక సమస్యతో బాధపడుతోంది. పేద కుటుంబానికి చెందిన రమ్య వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి సతీష్, రంగనాయుడు ఆమెకు ఆర్థిక సహాయం అందించారు. రమ్య ఆరోగ్యం మెరుగుపడటానికి వైద్యం చేయించుకోవడానికి వీలుగా వారు ?10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రమ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థినికి తమ వంతు సహాయం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సహాయం అందుకున్న రమ్య, ఆమె కుటుంబ సభ్యులు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థి..



**రామగిరి మేజర్ న్యూస్** మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల పదవ తరగతి ఉత్తీర్ణతలో అత్యంత ప్రతిభ చూపారు. అలాగే ఆ పాఠశాలకు చెందిన కే అమృత అనే విద్యార్థిని చిన్మయి చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో అమృత మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం చారిటబుల్ ట్రస్ట్ వారు విద్యార్థినికి పదివేల రూపాయలను ప్రైజ్ మనీని అందజేసి విద్యార్థికి పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం కు వారు శు భాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలకు కీర్తిని సాధించిన అమృతను ప్రిన్సిపాల్ అమీనావేగం అభినందించారు.
%క్రీడలతోనే మానసిక ఉల్లాసం

# జ్వాలా పెయింట్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన జ్వాలా పెయింట్స్ యజమాని ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవికాలంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో జ్వాలా ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, పచ్చా అశోక్, విద్యా కమిటీ చైర్మెన్ నరసింహులు, మాజీ వార్డ్ మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్న రెండుటీంలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్వాలా పెయింట్స్ ప్రతాప్ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఇండియా ఫర్ ఇండియాకు రూ. 10 వేల విరాళం



కదిరి, మేజర్ న్యూస్: ఏపీఎస్ ఆర్టీసీ విశ్రాంత అసిస్టెంట్ డిపో మేనేజర్ హరి మోహన్ సోమవారం ఆర్డీటీ వారు నిర్వహిస్తున్న ఇండియా ఫర్ ఇండియా సేవా కార్యక్రమానికి రూ. 10 వేలు విరాళం ను నల్లచెరువు మండల సమాఖ్య అధ్యక్షుడు రెడ్డెప్ప కు ఫ్రెండ్స్ ఇంటర్ నెట్ నందు అందించారు. ఆర్టీసీ మొటుకుపల్లి లో చదువుతున్న అంధ విద్యార్థులు,దివ్యాంగుల పోషణకు ఈ విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హరి మోహన్ తెలిపారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా విరాళం, బస్సు పాసుల ఖర్చు, నెలకు రూ.500లను ఆర్టీసీ తాను, తన భార్య టీచర్ క్రిష్ణవేణి అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీటీ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది రవీంద్ర, మస్తాన్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎస్ ఆర్టీసీ కదిరి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి
### – ఆర్డీవో కు వినతి



కదిరి, మేజర్ న్యూస్ :రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు బైరిశెట్టి, ఓబులేసు,ప్రభాకర్ రెడ్డిలు కదిరి రెవెన్యూ డివిజల్ అధికారి వి.వి.ఎస్.శర్మకు. వినతి పత్రం అందజేశారు చిన్న,.చిన్న కేసులకు కండక్టర్లను, డ్రైవర్లను సస్పెన్షన్ చేస్తున్నారని, అక్రమ డెబిట్స్ ఇస్తున్నారని, ఇంధన పొదుపుపై డ్రైవర్లను వేధిస్తున్నారని, ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయలేదని,లీవులు మంజూరు, బస్సుల మెయింటెనెన్స్, సిక్ లకు జీతాలు, పని ముట్లు సరఫరా, అక్రమ చార్జిషీట్లు, ఇచ్చి ఉద్యోగు లను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని అసోసియేషన్ ఆర్.డి.వో కి విన్నవించారు. ఈ కార్యక్రమములో నారాయణస్వామి, రవీంద్ర, నారాయణ రెడ్డి, చారి, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, అయూబ్, మల్లికార్జున, విశ్వనాథ్, రమణ, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



గుడిబండ మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా గుడిబండ మండలంలోని ఎస్, రాయపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మడకశి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి, శివకుమార్ మండలపల్లి అశ్వత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈరలకప్ప మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన అందించిన సేవలు మరవలేనివని అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషకర విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కురుబ విద్యార్థులకు ప్రతిభ పురస్కార అవార్డులకు పేర్లు నమోదు చేసుకోండి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా లోని కురుబ కులానికి చెందిన పది ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నటు శ్రీ సత్యసాయి జిల్లా కురుబ ఉపాధ్యాయ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా లోని అన్ని నియోజకవర్గాల మండలాల లోని కురుబ విద్యార్థినీ విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతిభ పురస్కార అవార్డుల ప్రధానోస్తవ కార్యక్రమం ఈ నెల 19 వ తారీఖున జిల్లా కేంద్రం పుట్టపర్తి గణేష్ సర్కిల్ నందు సాయి ఆరామం ఫంక్షన్ హాల్ లో జరుగును. పదోతరగతి లో 500 మార్కులు ఆపైన సాధించిన విద్యార్థులు ఇంటర్ మీడియేట్ నందు 900 మార్కులు ఆపైన వచ్చిన విద్యార్థులు అర్హులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరక నాగేంద్ర ,వెంకటేష్ ,కందుకూరి శివ, సురేష్ నాగభూషణం,రామకృష్ణ, ఆదినారాయణ, సుధాకర్ ,తిప్పన, తదితరులు పాల్గొన్నారు. కురుబ విద్యార్థిని విద్యార్థులు 9491830798, 8985997169, 9705684227, 95055 51006నెంబర్లకు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

## చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు రాజప్ప స్వామి తెలిపారు. ఉదయం స్వామివారికి వివిధ అభిషేకాలు జరిపి, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా స్వామివారిని అలంకరణ చేసి నైవేద్యం సమర్పించామన్నారు. అనంతరం భక్తులకు మహా మంగళహారతిని ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామివారు సోమవారం అర్ధనారీశ్వర రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన స్థానిక ప్రభుత్వ బాలుర, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులకు సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో దాత వరదారెడ్డి సత్కరించి ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా దాత వరదారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులను, అందులోని విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఆలోచనతో ఓ ఉపా ధ్యాయుడిగా, ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా తన వంతు సామాజిక బాధ్యతగా స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల తరుపున పదో తరగతి పరీక్ష ఫలితాలలో 589 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం వహించిన హర్షవర్ధన్ కు, 585 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన నరసింహ దేవాకు, 561 మార్కులతో మూడో స్థానంలో నిలిచిన మోక్ష వర్ధన్ కు, స్థానిక బాలికోన్నత పాఠశాలలో 575 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన శివాని, 564 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన సవిత, 556 మార్కులతో మూడో స్థానంలో నిలిచిన మమత లకు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని సత్కరించి ఆర్థిక ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు, తాము



కోరిన రంగాలలో విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు 10వ తరగతి పునాది వంటిదని, ప్రతిభ చాటిన వారి ఉజ్వల భవిష్యత్తు వారు కోరిన విధంగా సాధించుకునే అవకాశం ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లు రమణప్ప, వేమ నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీఎం రాఘవ, బాలుర, బాలికోన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధతో శ్రీ లక్ష్మీదేవి జలధి మహోత్సవం

గుడిబండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని,కుంబరనాగేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర సముదాయం అళున వర గోత్రంనకు చెందిన శ్రీలక్ష్మీదేవి జలదిమహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. హిరేతుర్పిగ్రామ పొలిమేర వంకలో శ్రీ లక్ష్మీదేవితో పాటు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి 101 ఏడేలకు పూజలు జరిపి యజమానులకు,గౌడ్,గొంచికారులకు, కుల బాదవులకు, కైవాడస్తులకు, తదితరులకు ఏడే ప్రసాదం అందించారు. జలదిమహోత్సవం అనంతరం హిరేతుర్పి నుంచి మేళాతాళలతో భక్తి భావంతో మండుతున్న ఎండలను కూడా లెక్కచేయకుండా జాతర మహోత్సవ నిర్వాహకులు,అళున వరు గోత్రంనకు చెందిన అన్నదమ్ములు ,అక్కచెల్లెమ్మలు, నెంటరు, కులబోవులు, భక్తి పరవసంతో భారీ ఊరేగింపుతో అమ్మవారిని కెఎన్ పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీదేవాలయం వద్ద భక్తులకు అందుబాటులో ఉంచారు .మహా



మంగళ హారతి,తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అనంతరం.భక్తులకు అన్న సంతర్పణ చేపట్టారు. అమ్మవారి జలది మహోత్సవంలో ఎలాంటి అవంచానియా సంఘట నలు జరగకుండా పోలీస్ సిబ్బందిని హోంగార్డులను బందోబస్తుకు పంపామని గుడిబండ ఎస్ఐ రాజ్ కుళ్లాయప్ప తెలిపారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని పీఏసీయస్ నందు భూసార పరీక్షా పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని రైతులకు అనంతపురం భూసార పరీక్షా కేంద్రం ఏఓ పి.శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరీక్షలు ప్రతి 3 సంవత్సరాలకు ఓసారి చేయించుకోవాలని సూచించారు.వీ ఆకారంలో గోతులు తీసుకోవాలని వ్యవసాయ పంటలకు 15సెంటిమీటర్లు,పండ్ల తోటలకు 3 అడుగుల లోతు గుంతలు తీసుకోవాలని తెలిపారు.ఎకరానికి 4-5 సార్లు మట్టి నమూనా తీసి, వాటిని బాగా కలిపి ఎదురెదురు భాగాలని తీసి వేసి 1/2 కేజీ వచ్చే వరకు అలా చేసి తర్వాత వచ్చిన మట్టిని ల్యాబ్ కి పంపంచాలని సూచించారు. భూసార పరీక్షా పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టడం వలన రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది.అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడటం వలన భూమి ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిపారు. మొక్కకు అందుబాటులో ఉండే పోషకాలు కూడా అందుబాటులో లేకుండా పోతాయని తెలిపారు. రైతులు తగిన మోతాదులోనే ఎరువుల వాడకం చేపట్టడం వలన అధిక దిగుబడి సాధించవచ్చునని తెలియజేశారు.సేంద్రీయ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్ తదితర సేంద్రీయ ఎరువులు వాడటం వలన, నేల సారవంతంగా పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీఎల్ ఏఓ శ్రీనాథ్ రెడ్డి,ఏఓ అన్వేష్ కుమార్,ఏఈఓ అక్కమ్మ, విశ్వేశ్వరి, పీఏసీయస్ సీఈఓ నారాయణస్వామి, సిబ్బంది,రైతు సేవా సిబ్బంది,పలువురు రైతులు పాల్గొన్నారు.



## రేశ్విత వైద్య ఖర్చులు భరిస్తా
### – వైకాపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉప్పార్లపల్లికి చెందిన విద్యార్థిని రేశ్విత కంటి చూపు మందగించి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసు కున్న వైఎస్ఆర్సిపి గాండ్లపెంట మండల ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి మానవతా హృదయంతో స్పందిస్తూ రేశ్విత వైద్య ఖర్చులు మొత్తం అయ్యే ఖర్చు భరిస్తానని నల్లచెరువు మండలం వైఎస్సార్సీపీ కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి ద్వారా విద్యార్థి నీ తండ్రి ప్రభాకర్ రెడ్డికి తెలిపారు. సోమవారం సాయంత్రం రేశ్విత తండ్రి ప్రభాకర్ రెడ్డి కదిరి లో శ్రీకాంత్ రెడ్డి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. మానవతా హృదయంతో స్పందిస్తూ చిన్నారికి అండగా నిలబడిన శ్రీకాంత్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. వైఎస్ఆ ర్సిపి మండల కన్వీనర్ ఎం.రవికుమార్ రెడ్డి, మాధవరెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, తదితరులున్నారు.

## దాతల సహాయంతో అన్నదానం



పుట్లూరు,మేజర్ న్యూస్ :పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 81 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్ .ఓబులేసు,యం.వి సుబ్బయ్య, ములి.హరినాథ్ రెడ్డి ,బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్డీటీ సంస్థ పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమం తథ్యం

## – వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఆర్డీటీకి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేసే విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమం తథ్యమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ డిమాండ్ చేస్తూ అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అధ్యక్షతన సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు అనంత వెంకటరామిరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆర్డీటీ అనేది స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదని, ఇక్కడి ప్రజల జీవితాల్లో భాగం.. భావోద్వేగం అని అన్నారు. వెనుకబడిన ఈ జిల్లాలో ప్రజల కష్టాలను గమనించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డీటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆర్డీటీకి విదేశాల్లో ఉన్న ఎంతో మంది దాతలు ఆర్థికంగా చేయూత అందించారన్నారు.




ఐదున్నర దశాబ్ధాలుగా ఆర్డీటీ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ సేవలకు అంతరాయం ఏర్పడిందన్నారు. దీని ఫలితంగా ప్రజలంతా ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు.

ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి లేఖలు రాశానని గుర్తు చేశారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా చంద్రబాబు దృష్టికి ఆర్డీటీని కాపాడాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు. మాయ మాటలు చెప్పి కాలయాపన చేయకుండా తక్షణం ఆర్డీటీ కార్యకలాపాలు సజావుగా సాగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత తీసుకుని కేంద్రంతో మాట్లాడాలని సూచించారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# హిందూపురాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతా..

## – పార్టీలకతీతంగా హిందూపురం అభివృద్ధికి సహకరించి వాటి ఫలాలను అందరూ పొందాలి...

## – పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ పరిధిలోని ఒకట వ వార్డు కొల్లకుంట ఇందిరమ్మ కాలనీలో గతంలో మంజూరు చేసిన ఇంటి పట్టాలకు 237 మందికి లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర చేతుల మీదుగా పంపిణీ చేశారు.అదేవిధంగా 60 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు,ఇందిరమ్మ కాలనీ వాసులు ఎంతో ఆనందంతో పద్మభూషణ్ అవార్డు పొందిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధర దేవి లకు క్రేన్ ద్వారా గజ మాలతో సత్కరించారు,అక్కడనుండి సభా వేదిక వరకు ఊరేగించారు, అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగామంత్రి అనగాని సత్య ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ ఎస్ రాజు,జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హాజరై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో కలిసి జ్యోతి ప్రజ్వల గావించారు.జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు,అన్న స్వర్గీయ హరికృష్ణ తోపాటు తనను 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన హిందూపురం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు, ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ హిందూపురం అభివృద్ధిపై ఏరకంగా దృష్టి



పెట్టి అభివృద్ధి చేశారో అదే మాద్రి ప్రస్తుత సీఎం నారా చంద్ర బాబు నాయుడు కూడా అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు, రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని ఆ దిశగా అడుగులు వేస్తున్నానన్నారు.అంతేకాకుండా ప్రతి ఒక్కరూ హిందూపురం ప్రాంత అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు టిడిపి కార్యకర్తలకు జోలికి వస్తే చూసి ఊరికే ఉండేది లేదంటూ ఎమ్మెల్యే బాలయ్య వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడమే కాకుండా మీ సొంత భూములకు సంబంధించిన పాసు పుస్తకాల్లో రాజు ముద్ర ఉండాల్సింది పోయి సైకో జగన్ బొమ్మ వేసుకోవడం చాలా దారుణం, గత వైసిపి సైకో ప్రభుత్వంలో అభివృద్ధి పక్కన పెట్టి స్వార్థ ప్రయోజనం కోసం పాటుపడ్డారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఓ ప్రక్క ప్రజా సంక్షేమం మరో ప్రక్క ప్రజాభివృద్ధి పట్ల ప్రత్యేకదృష్టిసారించి ఆ దిశగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత వైసీపీ ప్రభుత్వం లోల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో భూములు ఉన్న రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి రైతులకు మేలు చేసామన్నారు.కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, హౌసింగ్ పీడీ వెంకటరమణ , మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు , నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు,ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర,బాలాజీ ,వీరయ్య ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినల్లి ఆనంద్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ,టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, లీగల్ సెల్ అధ్యక్షులు లాయర్ శివ శంకర్, మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్,వ్యవసాయ కమిటీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నారాయణరెడ్డి, సర్పంచు మంజునాథ, ఒకటో వార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు .



# మాకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విన్నవించిన భవన నిర్మాణ కార్మికులు

పుట్టపర్తి, మేజర్ న్యూస్ :కదిరి పట్టణానికి చెందిన 1949 భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో కార్మిక సంఘం సభ్యులు పేర్కొంటూ 2000 సంవత్సరంలో 1949 భవన నిర్మాణ సంఘాన్ని కార్మికులంతా కలిసి ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. 2007వ సంవత్సరంలో కదిరి పట్టణ సమీపంలోని గట్ల వద్ద సర్వే నెంబర్ 1713 లో 2.50 ఎకరాలు, సర్వే నెంబర్ 1769, 1770 లలో 7.90 ఎకరాలను కార్మికులంతా కలిసి ఇంటి నివేశన స్థలాల కోసం, కమ్యూనిటీ భవనం కోసం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే అంతా కలిసి అహ్మద్ అలీ నీ సంఘం అధ్యక్షుడిగా నియమించుకున్నామని తెలిపారు. ఈ భూమిలో అప్పట్లో 323 మంది కార్మికులకు ప్రభుత్వం ద్వారానే ఇంటిని వేసిన స్థలాలు మంజూరు చేస్తామని చెప్పి కార్మికులందరినీ మోసగించినట్లు ఆరోపించారు. ఆ తర్వాత అధ్యక్షుడు కార్మికులంతా కలిసి కొనుగోలు చేసిన భూమిలో ఇంటి పట్టాలు ఇప్పిస్తానని మా దగ్గర డబ్బులు వసూలు చేసి, భవన నిర్మాణ కార్మికులకు కాకుండా వారి బంధువులకు, ఇతరులకు అమ్ముకున్నట్లు ఆరోపించారు. దీనితో 1949 భవన నిర్మాణ కార్మికుల సంఘ కార్మికులైన తమను మోసం చేశాడన్నారు. అధ్యక్షుడి అవినీతి బాగోతంపై ఇటీవల పలు పత్రికల్లో కథనాలు రావడం జరిగిందన్నారు. మీరు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని భావన నిర్మాణ కార్మికులు కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో భవన నిర్మాణ కార్మికులు సూరి, బాషా, వెంకటరమణ, మహమ్మద్, అలీ, ఖాదర్ బాషా, మహమ్మద్ రఫీక్ , కృష్ణప్ప, షేక్ బాషా రాజేంద్రకుమార్ నారాయణ రమణ, మహబూబ్ బాషా ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ పంచాయతీల్లో నెలకొన్న దీర్ఘకాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి తెలిపారు. సోమవారం పెద్దవడుగూరు లోని పార్టీ కార్యాలయంలో చిత్రచేడు చిత్తూరు గ్రామపంచాయతీ నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో ప్రధానంగా విద్యుత్తు ఉపకేంద్రం లేకపోవడం వల్ల వర్షాకాలంలో తరచూ విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నామని ఈ సమస్య నుంచి రైతులు ప్రజలను గట్టెక్కించాలని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పాడుబడిన రోడ్లను బాగు చేయించాలని కోరారు. వీటిని పరిష్కారం చేసేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే రోజుకి రెండు పంచాయతీల నాయకులతో సమస్యలను తెలుసుకొని మండల వ్యాప్తంగా దీర్ఘకాలా యొక్క సమస్యలను నెరవేర్చనున్నట్లు ఎమ్మెల్యే అశ్విత్ రెడ్డి తెలిపారు.



కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్‌కు వినతి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని షిరిడి సాయి కళ్యాణమండపంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శింగనమల మండలం గుమ్మేపల్లి పంచాయితీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గుమ్మేపల్లి పంచాయితీ సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలోఅనంతపురం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మేపల్లి నుండి ఏకులనాగేపల్లి వరకు 3 కిలోమీటర్లు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు.కల్లుమడి నుండి గుమ్మేపల్లి మీదుగా పాపినేపాళ్యం క్రాస్ వరకు బీటి రోడ్డు పూర్తిగా పాడైపోయిందని దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని తెలిపారు. ఏకులనాగేపల్లి నుండి ఇల్లూరు వరకు గత ప్రభుత్వం కంకర వేసి అర్ధాంతరంగా రోడ్డు పనులు నిలిపి వేసిందని నిలిచిపోయిన రోడ్డును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీసీల పేరుతో దోపిడి

**- వైఎస్ఆర్సిపి వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** బీసీల పేరుతో దోచుకునేందుకు ప్రభుత్వం స్కీములను పెడుతుందని వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర అన్నారు. సోమవారం తన నివాసంలో వాల్మీకి సాధికారత సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్ల పేరుతో ట్రైనింగ్ మరియు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం లక్ష మందికి కుట్టు మిషన్లను శిక్షణ ఇచ్చి, మిషన్లను పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు శిక్షణ ఇచ్చే సమయంలో, స్టైఫండ్ క్రింద ఒక్కో మహిళకు మూడు వేల రూపాయలు గాను ఒక్కొక్క కుట్టు మిషన్ ధర రూ.4300లు అనుకుంటే ఒక్కొక్క మహిళకు చెల్లించేది మొత్తం రూ.7300లు మాత్రమే, ఒక్కొక్క లబ్ధిదారునికి ప్రభుత్వం కేటాయించింది. 23000 వేల రూపాయలు అంటే ఒక్కొక్క లబ్ధిదారుని మీద 16 ,700 ప్రభుత్వ పెద్దలు దోచుకొనేందుకు సిద్ధం అయ్యారు. 7300 రూపాయలతో, దాదాపుగా 73 కోట్ల రూపాయలు అవుతుంది. మరి మిగిలిన మొత్తం దేనికి ఖర్చు చేస్తారని అని ప్రశ్నించారు. 230 కోట్ల రూపాయలను ప్రభుత్వం కుట్టు మిషన్లకు బడ్జెట్ కేటాయిస్తే, అందుకు అయ్యే ఖర్చు అయ్యే ఖర్చు కేవలం 73 కోట్ల రూపాయలు మాత్రమే అని, మిగిలిన 167 కోట్ల రూపాయలు దేనికి ఖర్చు చేస్తారని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు అనుభవం కలిగిన పాన్ ఇండియా కంపెనీలను తిరస్కరించి, కేవలం బినామీ కంపెనీలకు ప్రాధాన్యతను ఇచ్చి కాంట్రాక్ట్ పనులను కట్టబెట్టడంలో కూటమి ప్రభుత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి బొగ్గు కృష్ణా, ఆనంద, గుట్టూరు పిట్టబాబు, బోయ ఆనంద్, మజ్జిగ నాగరాజు, పరంధామ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారెడ్డి రాజకీయం చేయలేదు.. చెలగాటమాడారు...!

- మహిళలు అనే విచక్షణ లేకుండా టిడిపి కౌన్సిలర్ల పై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు...
- నా కుటుంబంలో మహిళలపై కూడా కేసులు బనాయించారు..!
- మేధావులు అందరి అభిప్రాయం తీసుకుందాం..
- గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెద్ద రెడ్డి రాజకీయం చేశారా అరాచకానికి పాల్పడ్డారా. ?
- వారి విజ్ఞతకే వదిలేద్దాం..!
- వీడియో విడుదల చేసిన జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి ప్రాంతంలో రాజకీయం కాదు చేసింది చెలగాట మాడారు..! టిడిపి కౌన్సిలర్లు మహిళలని కూడా చూడకుండా నాన్ బెయిలబుల్ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేశారు. నా ఇంట్లో దౌర్జన్యంగా చొరబడడమే కాకుండా.. గౌరవప్రదమైన కుటుంబం నుంచి వచ్చిన నా సతీమణి ఉమారెడ్డి, నా కోడలు పై కూడా పోలీస్ కేసులు బరాయించారు.. నాపై 134 కేసులు.. కుమారుడు అస్మిత్ రెడ్డి పై కేసులు బనాయించారు.. దీన్ని రాజకీయమంటారా..? చెలగాటమంటారా..? మీరే చెప్పండి.. అంటూ ఆయన మేధావులకు సవాలు విసిరారు.. ఈ మేరకైన సోమవారం సాయంత్రం ఒక వీడియో విడుదల చేశారు. తన తండ్రి జెసి నాగిరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గాను, ఎమ్మెల్సీ గాను పనిచేసే ప్రజా మన్ననలు అందుకున్నారన్నారు. అదే క్రమంలో సమితి ప్రెసిడెంట్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనంతరం తన సోదరుడు జెసి దివాకర్ రెడ్డి మంత్రి పదవులు కూడా అలంకరించారన్నారు. తమ తండ్రి తర్వాత రాజకీయ రంగ ప్రవేశం చేసిన తమ కుటుంబానికి సుదీర్ఘకాలం పాటు రాజకీయ పదవులు అందించిన ప్రజలకు తమ ఎల్లప్పుడూ విశ్వాసం గానే ఉంటామన్నారు. అలాంటి కుటుంబం పై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విష%శీ% చిమ్మారన్నారు. తన కుటుంబం పై కక్ష సాధింపు చర్యలో భాగంగా తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధిని తుంగలో తొక్కి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విచారం వ్యక్తం చేశారు. వైయస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఐఏఎస్, ఐపీఎస్ లు, కోర్టు తీర్పులు ఏమయ్యాయని ప్రశ్నించారు. పెద్దారెడ్డి చేసిన అరాచకాలపై మేధావులు, వైఎస్ఆర్పి నాయకులకు అన్ని ఆధారాలు చూపిస్తాను, తర్వాత మాట్లాడండి అని సవాల్ విసిరారు.

# లైసెన్స్డ్ ఇంజనీర్లు సర్వేయర్లతో సమీక్ష సమావేశం

**డిపిఒ నాగరాజ నాయుడు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజ నాయుడు సోమవారం జిల్లా పంచాయతీ కార్యాలయములో లైసెన్స్ ఇంజనీర్లు, సర్వేయర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారిత లేఅవుట్లు, అనధికార లేఅవుట్లు, భవన నమూనా ప్రణాళికలపై లైసెన్స్ ఇంజనీర్లు,సర్వేయర్లతో విస్తృతంగా చర్చించారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా సమర్పించాల్సిందిగా సూచించారు. ప్రభుత్వ నిర్ణయించిన ఫీజుల మేరకే వసూలు చేయాలని, అదనపు వసూళ్లు ఏవీ జరగరాదని గట్టి ఆదేశాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికార లేఅవుట్ల అనుమతుల విషయంలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే జిల్లా లోని అందరు పంచాయతీ కార్యదర్శులు భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో హరీష్ ఆహుదా ప్లానింగ్ జూనియర్ సహాయకులు, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదు..

**-ఎమ్మార్పీయస్ పుల్లప్ప**



**నార్పల,మేజర్ న్యూస్ :** ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేసే విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమం తప్పదని ఎమ్మార్పీయస్ నాయకులు రంగాపురం పుల్లప్ప తెలియజేశారు. ఈమేరకు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ లకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటీ అనేది స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదని, ఇక్కడి ప్రజల జీవితాల్లో భాగం భావోద్వేగం అని అన్నారు. వెనుకబడిన ఈ జిల్లాలో ప్రజల కష్టాలను గమనించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డీటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆర్డీటీకి విదేశాల్లో ఉన్న ఎంతో మంది దాతలు ఆర్థికంగా చేయూత అందించారన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా ఆర్డీటీ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ సేవలకు అంతరాయం ఏర్పడిందన్నారు. దీని ఫలితంగా ప్రజలంతా ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి లేఖలు రాశామని తెలిపారు.ఆర్డీటీ సేవలు ఆగితే ఆ సంస్థకు వచ్చే నష్టం ఏమీ లేదని, కానీ ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎన్నో ప్రాంతాల్లో ఆర్డీటీ సేవా కార్యక్రమాలు చేస్తోందని చెప్పారు. కేంద్రం కూడా ఆర్డీటీని మతం కోణంలో చూడొద్దని సూచించారు. ఆర్డీటీకి ప్రజల అండ ఉందని, ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమం తప్పదని తెలియజేశారు.

## అయ్యా అన్యాయం...

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అంజన్న వారసులు లబోదిబో**



**సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలో సర్వే నెంబర్ 539-2540-2 విస్తీర్ణం 0.71 సెంట్లు 1976 వ సంవత్సరంలో డి ఫామ్ పట్టా ఇవ్వడం జరిగిందని, నాటినుండి నేటి వరకు ఈ స్థలం మీద పూర్తిగా ఆధారపడి జీవిస్తున్న మా కుటుంబ సభ్యులను కొందరు ఆక్రమణదారులు ఆ స్థలంపై కన్ను వేసి బెదిరింపులకు దిగుతున్నారని సోమవారం సింగనమల నియోజకవర్గం సత్యసాయి కళ్యాణమండపంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెద్దిరెడ్డి అంజనప్ప వారసులు లబోదిబో అంటూ అధికారులకు మొరపెట్టుకున్నారు. స్థలానికి సంబంధించిన విషయం ఆర్డిట్ కోర్టులో కూడా అనుకూలంగా ఇచ్చినట్లు వాటి ఆర్డర్ నీ పత్రాలను హైకోర్టు నందు దావా కూడా వేశామన్నారు. హైకోర్టు ఈ స్థలం పై స్టేటస్కో ఇచ్చిందని, బాధితులు ఈ విషయాన్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు విన్నవించుకోవడం జరిగింది. తదనంతరం పెద్దిరెడ్డి అంజనప్ప వారసుడు మాట్లాడుతూ నాకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన మీడియా ఎదుట మాట్లాడారు.

## వైసీపీ గిరిజన విభాగం జిల్లా కార్యదర్శిగా సాకే మురళి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం అనంతపురం జిల్లా కార్యదర్శిగా సాకే మురళి నియమితులయ్యారు. సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాకే మురళి మాట్లాడుతూ.. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతా నికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు, నాయకులు నాగార్జునరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మూడవసారి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకిలా చలపతి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మూడవసారి ఏ జిల్లా చలపతి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సమావేశ కార్యాలయంలో ఎన్నిక జరిగింది. అనంతరం ఏకిల చలపతి మాట్లాడుతూ సభ్యుల సమస్యల కోసం నిరంతరంగా తన పోరాటం కొనసాగిస్తానని వారు వెల్లడించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఏకిల చలపతి, ప్రధాన కార్యదర్శిగా ఏ. నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కే. రామయ్య, కోశాధికారిగా పి. సుధాకర్, ఉపాధ్యక్షులుగా నారప్ప, శ్రీరాములు, శివలింగన్న, కొండయ్య, రామచంద్రప్ప, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాసులు, వెంకటస్వామి, రామిరెడ్డి, కుల్లాయప్ప, కేశవయ్య తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ సమర శంఖం..

- తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విద్యావ్యవస్థలో అసంబద్ధ విధానాలు వ్యతిరేకంగా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు అనంతపురం తహసిల్దారు కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రాయల్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 117 వలన గత కొన్ని సంవత్సరములుగా విద్యారంగ తీవ్ర సంక్షోభంలో నెట్టివేయబడింది. ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 9వ తేదీన ధర్నా కార్యక్రమం, 14వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమం దశలవారీగా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు సతీష్ కుమార్ నరేష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ నాయకులు గురు రాజ్ ఓబులేసు సూర్యనారాయణ ఎల్లప్ప ఆంజనేయులు పట్నం శ్రీనివాసులు సాయప్ప భాగ్యరాజ్ శ్రీనివాస్ మూర్తి తిప్పేస్వామి బి కే ఎస్ శ్రీనివాసులు హనుమంతు అడవిరాజు పుల్లయ్య చిదంబరయ్య రంగనాయకులు ఈశ్వరయ్య హిమగిరి ప్రసాద్ శ్యామ్ పవన్ నస్రుల్లా మన్సూర్ షేక్షా వలి ఆంజనేయులు ఫక్రుద్దీన్ కలీ ముల్లా సుంకన్న ఓబులేసు తదితరులు 60 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు.

## సూర్య ప్రభ, చంద్రప్రభ వాహనాలలో ఊరేగిన చెన్నకేశవుడు

- ఆలయ ఈవో వెంకటేశులు,
అడ హక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు రెండవ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం సూర్యప్రభ వాహనమునకు అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్ లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ గావించారు. ఈ సూర్యప్రభ వాహనానికి ఉభయ దాతలుగా బుద్ధికి నారాయణప్ప, బండ్లపల్లి వెంకట జయప్రకాష్, అంబటి సతీష్, కట్ట భాగ్యమ్మ అండ్ సన్స్, అన్నం లక్ష్మీనారాయణ, నీలయ్య గారి పని కుమార్ కుటుంబ సభ్యులు, నాగ సుబ్బమ్మ అండ్ సన్స్, కోటం కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు, సుందరేషన్ వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం చంద్రప్రభ కు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉభయ దాతలుగా ఆర్.వెంకటేశ్వర ప్రసాద్, గుద్దిటి నారాయణప్ప, సౌందర్యలహరి, సరసా దత్త మూర్తి వ్యవహరించారు. అనంతరం వీరి పేరిటన ప్రత్యేక పూజలు చేసి, వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టండి

ఆర్డిఓకు, తహసిల్దార్ కు వినతి పత్రాలు అందజేసిన ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏపీపీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఆర్టీసీ) సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్డిఓ మహేష్ కు, తహసిల్దార్ నటరాజుకు వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జోనల్ ఉపాధ్యక్షులు శేఖర్, జిల్లా చైర్మన్ ముత్యాలప్ప, రీజినల్ నాయకులు శంకరయ్య, డిపో కార్యదర్శి మధుసూదన్ తదితరులు మాట్లాడుతూ సెంట్రల్ కమిటీ నిర్ణయం మేరకు ఈ వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి దాదాపు 6 నెలలు పైబడి తీసుకుని వచ్చినప్పటికీ, కనీసం పరిష్కారం చెరువు కూడా చూపించకపోగా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2019 సర్కులర్ను మా డిపో నందు అమలు జరిపించాలని, డ్యూటీలు లేవని బలవంతంగా లీవ్ వేయకుండా కేంద్ర కార్యాలయం ఇచ్చి ఉన్న సర్కులర్ ను అమలు జరిపించాలని, మహిళా సిబ్బందికి ప్రత్యేక పరిస్థితుల్లో అవసరమైన సెలవులు మంజూరు చేయాలని, రిటైర్డ్ అయిన సిబ్బందికి ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పెన్షన్ అమలు చేయాలని తెలిపారు. క్లారికల్ సిబ్బందికి అవసరమాకు కంప్యూటర్స్ ప్రింటర్స్ తో పాటు కావలసిన ఫర్నిచర్ ను ఏర్పాటు చేయాలని, పనిగంటలకు మించి పనిచేస్తూ వారిపై పెంచిన భారమును తగ్గించాలని తెలిపారు. కొత్త బస్సులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ వారు అమలు చేసిన వైద్యమును మరింత మెరుగుపరచాలని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధి పనులు వెంటనే అమలు చేయాలని తెలిపారు. ఆర్టీసీ సంస్థలో పెండింగ్లో ఉన్న ఖాళీలను బట్టితో పాటు ప్రమోషన్లు కూడా వెంటనే అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో కోశాధికారి వైవిఆర్ రెడ్డి, రాయుడు, హరికృష్ణ, మంజునాథ్, ప్రసాద్, నరసింహులు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలల అసంబద్ధ విధానాలపై ఏపీటీఎఫ్ ఉద్యమ బాట

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జిల్లాకార్యదర్శి డేనియల్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎన్. రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడింది అన్నారు.

ప్రభుత్వ బడులు సహజ మరణం చెందేలా ప్రభుత్వాలు ప్రణాళిక రచిస్తున్నాయి. గత ప్రభుత్వం 5 రకాల బడుల విధానం ప్రవేశ పెడితే ఈ ప్రభుత్వం 9 రకాల బడులు విధానం తేవాలని ప్రయత్నం చేస్తున్నదని ఇది సరి అయిన విద్యా విధానం కాదని ఒక పెద్ద మండల హెడ్ క్వార్టర్స్ లో 4 రకాల బడులు ఉండే పరిస్థితి వస్తున్నదని పిల్ల వాడిని ఈ పాఠశాలలో చేర్పించాలో తెలియని అయోమయ పరిస్థితి లోకి తల్లిదండ్రులు నెట్టబడుతున్నారని, గత ప్రభుత్వం జీవో నెంబర్ 117 పేరు మీదుగా గ్రామీణ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేస్తామనే అజెండాతో ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా చేసుకుని గెలుపొంది.నేడు దీని రద్దు పేరు మీదుగా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే విధానం కానీ, విద్యారంగాన్ని సరి చేయకపోగా ఏమాత్రం శాస్త్రీయత, హేతుబద్ధత లేనటువంటి అసంబద్ధమైన, అశాస్త్రీయమైన విద్యారంగాన్ని మరింత అతలాకుతలం చేసి పాఠశాల స్వరూపాలని రూపుమాపేందుకు కంకణం కట్టుకుంది అని అన్నారు. 2030 నాటికి మొత్తం 30% కన్నా మించకుండా మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉండాలని ప్రపంచ బ్యాంకు మన విద్యారంగాన్ని ప్రైవేట్,కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే కుట్రకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారని భావించాల్సి వస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డేనియల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా రంగంలో చేపడుతున్న మార్పులపై సంఘ నాయకులతో చర్చిస్తున్న వాటికి, తీసుకున్న చర్యలు ఇస్తున్న ఉత్తర్వులు వేరుగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపిన మేరకు 5o5o2 విధానాన్ని కొనసాగించాలి లేదంటే మార్పు జరిగేంత వరకూ నిరసన, ధర్నా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అని తెలిపారు.జిల్లా పూర్వ కార్యదర్శి రాం దాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా విధానాలు మారడం లేదని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యప్రసాద్ రెడ్డి నిరసనకు సంగీభావం తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 12వ పిఆర్సిని జూలై 2023 నుండి అమలు చేయాలని ఆలస్యమైన పరిస్థితులలో 30 శాతం మధ్యంతర భృతిని విడుదల చేయాలని బకాయి పడ్డ మూడు డీఏలను తక్షణమే విడుదల చేయాలని సమాంతరముగా తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని పాఠశాల పూర్వపు స్వరూపాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 9వ తేదీన ధర్నా కార్యక్రమం, 14వ తేదీన రాష్ట్ర రాజధాని యందు ధర్నా కార్యక్రమం దశలవారీగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు రఘురామిరెడ్డి,జిల్లా కార్యదర్శి డేనియల్,,ఉపేంద్ర,ఓబయ్య,అంజన్,రవి,రాజశేఖర్,కిషోర్,భాస్కర్ రెడ్డి,విశ్వనాథ,జయచంద్ర,రామాంజి నాగేంద్ర, కుమార్,వివిధ మండలాల ,అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శులు,కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఎంజెపి పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం

### - భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలకృష్ణ దంపతులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలోని టేకులోడు లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో రూ.85 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో డైనింగ్ హాల్ నిర్మించడం జరుగుతోంది. ఈ పనుల ప్రారంభోత్సవానికి హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ వారి సతీమణి వసుంధర దేవిలు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఆర్డిటి సంస్థ సహకారంతో జరుగుతున్న ఈ ప్రాజెక్టు తో పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో ప్రారంభించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మర్తాడు నుండి కోటంక గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

### - వినతి పత్రం అందజేసిన .. ఆవుల కృష్ణయ్య



గార్లదిన్నె మేజర్న్యూ స్ : బుక్కరాయసముద్రం మండలంలోనిశిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కు మరియు సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్ లో మర్తాడు క్రాస్ నుండి కోటంక వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కు అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తో ఆయన మాట్లాడుతూ మా గ్రామ ప్రజలు రోడ్డు బాగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రోడ్డు నిర్మాణం కు సహకరించాలని కోరారు. అలాగే నారా లోకేష్ యువగళం పాదయాత్ర మర్తాడు గ్రామానికి చేరుకున్నప్పుడు మార్తాడు గ్రామంలో చిన్ని ప్రాసెసింగ్ యూనిట్ ను చేపడతామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.జిల్లాలో అత్యధికగా బత్తాయి సాగు గార్లదిన్నె మండలంలోోో రైతు లు ఉన్నారు అన్నారు. మర్తాడు గ్రామంలో చీని ప్రాసెసింగ్ యూనిట్ ని ప్రారంభిస్తే రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని జాయింట్ కలెక్టర్కు వినిత అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల్ కన్వీనర్ గోరుకుటి వెంకటేష్, నల్లని తాతయ్య మర్తాడు గ్రామ ప్రజలుపాల్గొన్నారు

## నాగలింగారెడ్డి మృతికి నివాళులర్పించిన శ్రీరామిరెడ్డి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని వైకాపా సీనియర్ కార్యకర్త భూమిరెడ్డి నాగలింగారెడ్డి ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న వైకాపా సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి నాగలింగారెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాలర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగలింగారెడ్డి కుటుంబానికి తామంతా అండగా నిలుస్తామని వారి కుటుంబానికి ఏటువంటి ఇబ్బంది కలిగినా తమను సంప్రదించవచ్చుని భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో దుద్దకుంట భాస్కర్ రెడ్డి, చిట్టి,భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి,రాజు,పాల్గొన్నారు.



## ఆక్రమణలపై మూడు ప్రత్యేక టీంలతో విచారణ : తహసిల్దార్



ముదిగుబ్బ మేజర్ న్యూస్ : స్థానిక కేజీబీవీ పాఠశాల సమీపాన గల నూతన కాలనీలో పేదలకు, స్టేడియం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారంటూ వివిధ దిన పత్రికలలో వచ్చిన వార్తల నేపథ్యంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించడానికి ఆర్డిఓ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి మూడు ప్రత్యేక టీములు విచారణ చేపట్టనున్నట్లు తాసిల్దార్ నారాయణ స్వామి తెలిపారు. సుమారు 20 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇల్లు, స్థలాలు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు అందించాలన్న ఆశయంతో లక్షలాది రూపాయలు వెచ్చించి భూములను కొనుగోలు చేయడం జరిగింది. అందులో భవిష్యత్తు అవసరాల కోసం, స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించడం జరిగింది. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి లబ్ధిదారుల జాబితా మానడం నూతన లబ్ధిదారులు చేర్చడం జరుగుతోంది. తద్వారా అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలు అందడం లేదంటూ నిరుపేదలు ఒకవైపు గగ్గోలు పెడుతుండగా, మరోవైపు కొందరు రాజకీయ పలుకుబడితో దౌర్జన్యంగా పేదలకు కేటాయించిన స్థలాలు, భవిష్యత్తు అవసరాలకు, స్టేడియం నిర్మాణానికి కేటాయించిన స్థలాలను పెద్ద ఎత్తున ఆక్రమించు కున్నట్లు ఆరోపణలు రావడం, ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడం జరిగింది..ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా కేజీబీవీ కాలనీలో ని అక్రమాలు గుర్తించి వారిని శిక్షించడానికి ఆర్డిఓ ఆదేశాల మేరకు ఇతర మండలాలకు చెందిన మూడు ప్రత్యేక టీములు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజా నిజాలు నిక్కు తేలుస్తూ ప్రత్యేక నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

### - మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పిలుపు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ తన మద్దతును తెలిపారు. సోమవారం వారి నిరసన క్యాంపు కార్యాలయానికి చేరుకుని వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో వైద్యాన్ని చేరువ చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వందల సంఖ్యలో మహిళలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్న వారి సమస్యలపై కనీస చిత్తశుద్ధి లేని ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరించడం చాలా దారుణమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తన తరఫున ప్రత్యేకంగా నివేదికను అందిస్తానని తెలిపారు. వారి నిరసనకు తన సంపూర్ణ మద్దతును అందిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటానన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

## జాతీయ సేవారత్న పురస్కారంను అందుకున్న విజయసాయికుమార్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సృష్టి లో మానవ జన్మ అన్ని జన్మలలో ఉత్తమమైనది అని అటువంటి జన్మ లో సేవ ద్వార జీవితాన్ని సార్థకత చేసుకోవడం అభినందనీయమని లిఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ అన్నారు. వారి క్యాంపు ఆఫీస్ నందు లిసాయి ట్రస్ట్ కు సున్యసే శిఖర్ ఫౌండేషన్ ముంబై వారు అందించిన జాతీయ స్థాయి సేవ రత్న పురస్కారం ను వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సాయి ట్రస్ట్ సేవలను అభినందిస్తూ ప్రస్తుత పరిస్థితులలో ఒక పూట భోజనం పెట్టడం ఎంతో ఇబ్బంది గా వున్నా ఈ రోజులలో గత 17 సంవత్సరాలుగా లక్షలాది మందికి ఆకలి తీర్చడం ఎంతో అభినందనీయమని అందులోను 38 సంవత్సరాలు గా సాయి ట్రస్ట్ ద్వార అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొద్ది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించి ఆ తర్వాత కనుమరుగు అవుతున్న ఈ పరిస్థితులలో 38 సంవత్సరాలు ఒక సేవ సంస్థ తమ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తను కుడా తన వద్దకు వచ్చే ఎంతో మంది దాతలకు సాయి ట్రస్ట్ కు ఆర్థిక సాయం చేయమని సిఫారసు చేస్తున్నానని ఆర్థిక శాఖమంత్రి అన్నారు సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ 1988 సంవత్సరం భగవాన్ సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవ కార్యక్రమాలను ప్రారంభించి 1990 సంవత్సరం మే 4వ తేది రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని మే 5వ తేదిన స్వామి వారు ఈ సంస్థను ప్రారంభించారని ఇప్పటికి 37 సంవత్సరాలు పూర్తయి 38 సంవత్సరంలోకి అడుగుపెట్టామని 38వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందదాయకంలి అని సంస్థకు సహకరిస్తున్న దాతలకు అధికారిక, అనధికారిక,రాజకీయ ప్రముఖులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ చేసారు.ఈ కార్యక్రమం లో సిరి సంస్థ చంద్రకాంత్ నాయుడు, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

## కిషోర బాలికల సాధికారత అందరి బాధ్యత




తనకల్లు, మేజర్ న్యూస్ : కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత అని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొక్కంటి అంగన్వాడీ కేంద్రంలో నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ జయంతి ఆదేశాల మేరకు కిశోరి బాలికల వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశ్వరి, సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ బాలికలు చిన్ననాటి నుంచే దృఢత్వం కోసం పౌష్టికాహారం తీసుకోవాలని, చదువుతోపాటు చట్టాలపై అవగాహన చేసుకుని ధైర్యంగా ముందుకు సాగాల న్నారు. విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, ఫోక్స్ చట్టం గురించి వివరించారు. కిశోర బాలికలు సామాజిక, శారీరక అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం కిశోర బాలికల అవగాహనపై పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కవిత హసీనా జబీన్ తాజ్, అంగన్వాడి కార్యకర్తలు భాగ్యలక్ష్మి, వెంకట లక్ష్మి, సుబ్బమ్మ పాల్గొన్నారు.




## కార్మికులకు కనీస వేతనం రూ. 35 వేలు నిర్ణయించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎపి లో కనీస వేతనాలు నిర్ణయించే బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనంతపురము సంఘమేష్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఏఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ గత నెలలో గోవాలో జరిగిన ఏఐటియుసి జాతీయ వర్కింగ్ కమిటీలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల పరిస్థితులు పై విశ్లేషణ చేసి కనీస వేతనం రూ .35 వేలు ఉండాలని తీర్మానం చేశామన్నారు. దేశంలో ఒక కుటుంబం బతకాలంటే కనీసం రూ. 35 వేలు వేతనం ఉండాలన్నారు.ఎపి లో గత పది సంవత్సరాల నుండి వేతనాలు నిర్ణయించే బోర్డు లేకపోవడం వలన కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే బోర్డు ఏర్పాటుచేయాలన్నారు.కేంద్రంలో 8వ,రాష్ట్రంలో 12 వ పిఆర్సీ కమిటీలు వేయాల్సి ఉందన్నారు, మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. అన్ని శాఖ కార్మికులైనా ప్రతి నెలా 1 వ తేదీ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## పాళ్యంతండాలో ప్రతిష్టా మహోత్సవాలు

పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని పాళ్యంతండా గ్రామంలో మారెమ్మ దేవత, నందీ శ్వర, శ్రీతల దేవి, బొడ్డురాయి ప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. 6న గణపతిపూజ, రక్షాబంధన దీక్షాధారణ, వాస్తు హెూమం, మూలా మంత్ర గణపతి సుబ్రహ్మణ్య పంచాక్షరీ హెూమములు, పంచ గవ్య పంచామృత జలాధివాసాలు, మండప పూజలు, 7న గోపూజ, రక్షబంధన గ్రామోత్సవం, చండీ హెూమము, నవగ్రహ హెూమాలు, ధాన్యాధివాసం, పుష్పాధి వాసం, 8న గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం మూర్తుల పక్షళన, మండప పూజలు, యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, దిగ్బంధన కళావాహన ప్రాణప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, పండిత సత్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

## నేడు పెద్దవడుగూరు మండలంలో ఎమ్మెల్యే పర్యటన



పెద్దవడుగూరు మేజర్ న్యూస్:పెద్దవడుగూరు మండలంలోని నేడు మంగళవారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పర్యటనలో భాగంగా భీమునిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో అధికారులతో కలిసిఉదయం 10గం,,లకు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా భీముని పల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం సమస్యలు, ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు గ్రామసభ లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భీముని పల్లి గ్రామ ప్రజలు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## జూదరుల అరెస్ట్

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మధుడి గ్రామము లో బహిరంగ ప్రదేశాలలో పలువురు పేకాట ఆడుతున్నారని విశ్వాసనీయమైన సమాచారం రావడంతో సోమవారం ఎస్ఐ. వీరేష్ తన సిబ్బందితో వెళ్లి 5 మంది పేకాట ఆడుతుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎస్ ఐ వీరేష్ పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.1600 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ ఐ.తెలిపారు. కర్ణాటక మద్యం విక్రయాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణా, మట్కా జూదం తదితర వాటిని ఆడిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అలాంటి వారిపై ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## తాడిపత్రిలో మెగా జాబ్‌మేళా

తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఈ నెల 13 న జరగనుంది.ఇటీవల డిగ్రీ , బిటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగాల కొరకు ప్రయత్నిస్తున్న యువతకు సీడ్ ఏపీ మరియు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సమన్వయం తో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం పోస్టర్ ని సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదలచేశారు.




## ఆర్డిటి సేవలు కొనసాగేలా ప్రభుత్వం చొరవ చూపాలి

తనకల్లు, మేజర్ న్యూస్ : ఆర్డిటి సేవలు కొనసాగేలా ప్రభుత్వం చొరవ చూపాలని తోపు పారేసు, విజిలెన్స్ అండ్మాంటింగ్ కమిటీ సభ్యులు ఆరోగ్య శ్రీనివాసులు పేర్కొన్నారు. చీకటి మానిపల్లి, బొంతల పల్లి, గేమే నాయక్ తాండ, కోటపల్లి తదితర గ్రామాల ప్రజలు ఆర్ డి టి సేవలు యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే రెన్యువల్ చేయాలని సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఫాదర్ ఇన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడ నుండి తహసిల్దార్ కార్యా లయం వరకు ర్యాలీ, మానవహారం ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి అంటే బడుగు బలహీన వర్గాలకు ఒక ఆశాదీపం లాంటిది. కడుపేదలను ఒక గౌరవంగా సమాజంలో తల ఎత్తుకొని తిరిగే టట్టుగా విద్య, వైద్యం, మహిళా ఆర్థిక అభి వృద్ధి లాంటి కార్యక్ర మాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేదల హృదయాల్లో నిలిచిన సంస్థ ఆర్డిటి. కేంద్ర ప్రభుత్వం దురుద్దేశం తో ఫారెన్ కాంట్రి బ్యూషన్ రెగ్యులేరిటి అథారిటీ ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో




ఆర్డిటి ఆసియా సాధన కమిటీ చైర్మన్ తోపు పారేసు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఆరద్ర శ్రీనివాస్, తోలేటి వేమ నారాయణ, నరసిం హులు, హర్షవర్ధన్, సురేష్, కిష్టప్ప, రమణ నాయక్, రమణమ్మ, అంజనమ్మ, కొండయ్య, గంగరాజు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రంగస్వామి జన్మదిన వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయం లో సోమవారం . మడకశిర నియోజక వర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి. రంగస్వామి జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తొలుతగా కేకును కట్ చేసి అక్కడికి వచ్చిన నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రంగస్వామికి నాయకులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు యశ్వంత్, పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, గుడిబండ మండల అధ్యక్షుడు మంజునాథ, రాఘవేంద్ర నరసింహమూర్తి (రెడ్డి) కుమార్ నాయక్ మారుతీ,పవన్ ఉమాశంకర్ ,తిమ్మరాజు, సుభద్ర నాగేంద్ర,




నారాయణప్ప , డీలర్ రవి, డీలర్ చంద్ర, మారుతి , కమలాకర్, శంకరా, ఈశ్వర్, హేమంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి పునరుద్ధరణ రెన్యువల్ కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలి

### – మాదిగ దండోరా వినతి

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ లోఆర్ డి టి స్కూల్ ఆవరణంలో ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి టీ ఆదినారాయణ మాదిగ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూలమాలవేసి అక్కడి నుండి కత్తుల కొండయ్య మాదిగ జిల్లా కార్యదర్శి గుడిష భూపతి మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు రంగ స్వామి పెద్దవడుగూరు మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ నుండి ర్యాలీగా దాదాపు 80 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు విద్యార్థులు మహిళలందరూ గుత్తి రోడ్డు విధిగా అంబేద్కర్ విధిగా పోలీస్ స్టేషన్ సర్కిల్ వీధిగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు ఆర్డిటిని కాపాడుకుందాం కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి ఆర్డిటి సమస్యలను పరిష్కరించాలి అనంతపురం జిల్లా కరువును ప్రారదోలాలంటే ఆర్డిటి విదేశీ విరాళాల పునరుద్ధరణ రెన్యువల్ వెంటనే చేయాలని నినాదాలు చేసుకుంటూ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది ధర్నా ఉద్దేశించి టీ ఆదినారాయణ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.అనంతపురం సంస్థ ఎదుర్కొంటున్న పునరుద్ధరణ



సమస్యను యం ఆర్ పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ దృష్టికి తీసుకెళ్లాము. ఇటీవల సంస్థ కార్యకలాపాలు కూడా నిలిచిపోయే విధంగా ఏర్పడిన పరిస్థితిని, జిల్లా ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం దృష్టికి పెద్దవడుగూరు తాసిల్దార్ కి అనంతపురం జిల్లా కలెక్టర్ ద్వారా సందేశం పంపాలని కేంద్రంలో ఉండే పెద్దల దృష్టికి ప్రత్యేకంగా తీసుకొని పోవాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సుధాకర్ గుత్తి అనంతపురం ఎమ్మార్పీఎస్ నాయకులు రవి మాదిగ అప్పేచెర్ల పేద్దులయ్య మాదిగ ఉపాధ్యక్షుడు అప్పేచెర్ల సుధాకర మాదిగ ఒడుగూరు లింగన్న లింగన్న లచ్చుంపల్లి లాలప్ప మాదిగ విద్యార్థులు మహిళలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్పల మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి..



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ లకు టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు వినతిపత్రం అందజేశారు.బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆకుల బాబు మాట్లాడుతూ నార్పలలో ఆర్టీసీ బస్టాండ్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని మండలానికి బస్టాండ్ నిర్మించాలని కోరారు.మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పడకలను పెంచాలని కోరారు. ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా చేయాలని 24 గంటలు డాక్టర్లను అందుబాటులో ఉంచాలని విన్నవించారు.లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియం నిరుపయోగంగా మారిందని దానిని అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు.తహశీల్దార్ కార్యాలయం మరమ్మతులు పాతభవనంలోకే మార్చాలని కోరారు.మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

### ఎంపీడీవో రామకృష్ణ

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: మండల కేంద్రం తో పాటు 75 వీరాపురం గ్రామం లోని సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాల కొనసాగింపుగా ఈ నెల 5 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు మరియు 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రామకృష్ణ సోమవారం తెలిపారు.



## ప్రముఖ వాస్తు నిపుణులు ధనుంజయ్ దంపతులకు ఘన సన్మానం..

మడకశిర రూరల్ మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర పట్టణానికి అతి అతి చేరువలో ఉన్న భూమానంద ఆశ్రమ పీఠాధిపతి వాస్తు శాస్త్రంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన వాస్తు నిపుణులు చందకచర్ల ధనుంజయ స్వామి దంపతులను కర్ణాటక రాష్ట్రమైన తుంకూరు జిల్లా విడిగేసి గ్రామంలోని భక్తులు ధనుంజయ స్వామి దంపతులను ప్రత్యేకంగా ఆహ్వానించి దంపతులిరువురికి ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగినది.



## సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సేవా సుప్రీమ్, ఎస్ఎస్ఆర్ ఏజెన్సీ కింద పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని దళిత నాయకులు చిన్న ఆంజనేయులు సోమవారం బుక్కరాయ సముద్రం మండలంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్న ఆంజనేయులు మాట్లాడుతూ మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు ఏజెన్సీలు ప్రభుత్వం నుంచి రూ.13 వేలు చొప్పున వేతనాలు తీసుకొని .... కార్మికులకు మాత్రం నెలకు కేవలం రూ .7000 నుంచి రూ. 8,000 చొప్పున చెల్లిస్తూ ... వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కార్మికులందరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆదేశాలున్న... సేవా సుప్రీం, ఎస్ ఎస్ ఆర్ ఏజెన్సీలు వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, తక్షణమే కార్మికులందరికీ రూ .15,000 కనీస వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగాపురం పుల్లప్ప, చెన్నంపల్లి రాజు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన హోర్డింగ్ పొంచి ఉన్న ప్రమాదం



రాప్తాడు మేజర్ న్యూస్ :గత రెండు రోజుల క్రితం గాలివానకు మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ కూడలి వద్ద జాతీయ రహదారి పక్కన భారీ హోర్డింగ్ నేలకొరిగింది నిత్యం వేల వాహనాలు తిరిగే జాతీయ రహదారిపై ఒక పక్కన రోడ్డుపై హోర్డింగ్ వాహనాలకు తగిలేలా ఉంది గమనించకుండా వాహనదారులు వెళితే ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉంది పంచాయతీ , సిబ్బంది, జాతీయ రహదారి సిబ్బంది పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి .

## ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ పూజలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండ పై వెల సిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయ స్థాపన 13వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2012 మే 5వతేది శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధిలో మేల్ తాంత్రీ బ్రహ్మశ్రీ కంఠారు రాజీవరు ప్రధాన అర్చకుల తో భూమిపూజ కార్యక్రమం నిర్వహించి, ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రతి యేటా ఆలయంలో ఆలయ స్థాపన వార్షికోత్సవ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ముందుగా విద్యా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి,శివాలయంలో దీపారాధన కార్యక్రమం నిర్వహించి అనంతరం శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి పంచ ఫలాలు, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, దీప ధూప నైవేద్యం సమర్పించి, మహా మంగళహారతి నీరాజనాలతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం మోద పంచాయతీ చెర్లోపల్లి గ్రామంలో మామిడి తోటలో కల్లుమరి గ్రామానికి చెందిన గంగాధర (35) నీటి సంపులో పడి మరణించాడు. ప్రతిరోజు మామిడి తోటలో పనులు చేసుకోని తిరిగి సాయంత్రం తన ఊరికి చేరుకొనేవారు అని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పరిగి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఆస్తమా నివారణతోనే మెరుగైన శ్వాస

## – అంతర్జాతీయ ఆస్తమా దినోత్సవం – డాక్టర్ యశో వర్ధన్ మంగిశెట్టి, కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ అలెర్జీ స్పెషలిస్ట్, కిమ్స్ సవీర, అనంతపురం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం నాడు అంతర్జాతీయ ఆస్తమా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దీని లక్ష్యం ఆస్తమా గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడం, మరియు దీన్ని ఎలా నియంత్రించుకోవచ్చో తెలియజేయడం. ఈ సంవత్సరం 2025లో, ఆస్తమా నిర్వహణలో ముఖ్యమైన అంశాలైన ముందస్తు జాగ్రత్తలు, ట్రిగ్గర్ గుర్తింపు, సరైన ఇన్హేలర్ వాడకం, మరియు మందుల పద్ధతిగా వాడకంపై ప్రత్యేక దృష్టి సారించబడింది.

### ఆస్తమా అంటే ఏమిటి?

ఆస్తమా అనేది ఊపిరితిత్తుల వాపుతో సంబంధం ఉన్న దీర్ఘకాలిక వ్యాధి. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, మూలుగుడు, దగ్గు, ఛాతీలో బరువు వంటి లక్షణాలను కలిగిస్తుంది. అయితే సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని పూర్తిగా నియంత్రించుకోవచ్చు. ఆస్తమా ఉన్న వారికి ప్రతి ఒక్కరిలో కారణాలు వేరే వేరేలా ఉండవచ్చు. ముఖ్యమైనవి , దుమ్ము, ఫంగస్ (బూజు), పొగ, పరిమళ ద్రవ్యాలు, కాలుష్యం, స్వైన్ ఫ్లూ వంటి శ్వాసకోశ సంక్రమణలు, చల్లటి వాతావరణం లేదా వాతావరణ మార్పులు, వ్యాయామం చేయడం, కొన్ని ఆహార పదార్థాలు ఈ కారణాలు తెలుసుకుని వాటిని తక్కువగా ఎదుర్కొనడం ద్వారా ఆశించదగిన ఫలితాలు సాధించవచ్చు. ఉదాహరణకు ఇంటిని శుభ్రంగా ఉంచడం, అలర్జీ సమయంలో బయటకి పోకుండా ఉండటం, మాస్కులు వాడటం వంటివి సహాయపడతాయి. ఇన్హేలర్ ౹ చిన్న పరికరం, గొప్ప ఉపయోగం ఆస్తమా నియంత్రణలో ఇన్హేలర్ చాలా కీలకమైనది. అయితే దాన్ని సరైన రీతిలో వాడకపోతే మందు ఊపిరితిత్తుల లోపలికి చేరదు. చాలా మంది రోగులు తప్పుగా వాడటం వల్ల ఆస్తమా బాగా నియంత్రణలోకి రాదు.

### సరైన ఇన్హేలర్ వాడకం ఇలా ఉండాలి:

ఇన్హేలర్ వాడేముందు షేక్ చేయాలి, మౌత్‌పీస్‌ను బాగా మూసుకుని నోటిలో పెట్టుకోవాలి, మందు విడుదలవుతున్నపుడు నెమ్మదిగా, లోపలికి శ్వాస తీసుకోవాలి, తర్వాత 10 సెకన్లు ఊపిరి ఆపాలి, స్టెరాయిడ్ కలిగిన ఇన్హేలర్ వాడిన తర్వాత నోరు కడగాలి, ప్రతి రోగి తన డాక్టర్‌ని అడిగి సరి చూసుకోవడం మంచిది. ఆస్తమా మందులు రెండు రకాలుగా ఉంటాయి

### నియంత్రణ మందులు (ప్రతిరోజూ వాడాల్సినవి..

: స్టెరాయిడ్ ఇన్హేలర్లు) ౧ తీవ్రత తగ్గించే మందులు (తీవ్ర లక్షణాల సమయంలో వాడేవీ)కనిపించకపోయినా ప్రతిరోజూ నియంత్రణ మందులు వాడటం చాలా అవసరం. లక్షణాలు తగ్గినపుడు మనం మందు ఆపేయడం వల్ల మళ్ళీ తీవ్రమైన దాడులు వస్తాయి. ఈ వరల్డ్ ఆస్తమా డే నాడు, ఆస్తమా ఉన్నవారు తమ జీవితాన్ని ఆస్తమా నియంత్రించకుండా, తామే ఆస్తమాను నియంత్రించాలి. సరైన అవగాహన, జీవనశైలిలో మార్పులు, మరియు మందుల పద్ధతిగా వాడకం ఉంటే ఆస్తమాతో కూడిన ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమే. ప్రతి ఊపిరి విలువైనది ఆరోగ్యంగా బ్రతుకుదాం.

## వైకాపా నాయకుడు వెంకట రమణను పరామర్శించిన బొమ్మన శ్రీరామిరెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు వెంకట రమణ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న వైకాపా సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట రమణ త్వరగా ఆరోగ్యం మెరుగు పడాలని పార్టీకి మరెన్నో సేవలు అందించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శివపురం తిరుపతయ్య, రమణారెడ్డి, వెంకట రమణ, నాగులగుడ్డం ఆది తదితరులు పాల్గొన్నారు.

## జీబీవీలలో సీట్ల సంఖ్య పెంచాలి – బీసీ విద్యార్థి ఫెడరేషన్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద ఓసి, అనాథలకు నాణ్యమైన ఉన్నత చదువు అందిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల లో అదనపు సీట్లు కేటాయించాలని బీసీ విద్యార్థి ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎంఈఓ రమణప్పకు వినతి పత్రం అందజేశారు. మహిళా విద్యాభివృద్ధి లో భాగంగా అనాథ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు వసతి కల్పిస్తున్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో లక్షలాది మంది పేద విద్యార్థులు విద్యనభ్య సిస్తున్నారని, రాష్ట్రంలో సుమారు 352 కేజీబీవీలు ఉన్నాయన్నారు. నాణ్యమైన శిక్షణ, బోధన, సంరక్షణల కారణంగా ప్రతి ఏటా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుం టున్నారని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటున్నారు. బాలికల విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉన్న కేజీబీవీ లలో ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్యను పెంచాలని వారు కోరారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక నగదును, వసతులు సౌకర్యాలును మరింత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, మండల అధ్యక్షులు నగేష్, హరి, రవి, పాల్గొన్నారు.

## చెరువులో అక్రమంగా నిర్మించుకున్న గృహాలకు సంబంధించి ఆర్టిఐ ద్వారా వివరాలు అందించాలని వినతి పత్రం

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండల పరిధిలోని గ్రామపంచాయతీలో చెరువు స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించినవి ఇల్లు (గృహా0) సంబంధించిన పర్మిషన్ తీసుకున్నవి. పరిగి గ్రామపంచాయతీలో అక్రమంగా వెలసిన లేఔట్లకు సంబంధించిన వివరాలు ఎటువంటి అనుమతులు లేకుండా వెలసిన లేఔట్లకు పూర్తి వివరాలు తెలియజేయాలని వెంకటాద్రి లేఔట్ పక్కనే ఇంటిని నిర్మించుకున్న ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలన్నీ 20 అడుగులు ఆక్రమించుకున్నాడు .వెంటనే కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో అశ్వత్థప్ప డిప్యూటీ ఎంపీడీవో సంజప్ప కు వినతి పత్రం అందజేశారు. డిప్యూటీ ఎంపీడీవో సంజప్ప స్పందిస్తూ చెరువులో అక్రమంగా నిర్మించిన ఇంటి యజమానులకు నోటీసులు అందజేస్తామని అలాగే వెంకటాద్రి లేఔట్ లో పాత సర్వేస్



రోడ్డుకు ఆనుకొని ఉన్న 20 అడుగుల స్థలాన్ని కబ్జా చేసిన వారికి నోటీసులు అందజేసి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో జేబీ పార్టీ ఊట్కూరు నాగరాజు ఆర్టీఐ నారాయణ లాయర్ ఈశ్వర్ రామాంజినప్ప పాల్గొన్నారు.



## 20న దేశవ్యాప్త సమ్మె

### – సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి మల్లికార్జున

రాయదుర్గం, మేజర్ న్యూస్: దేశ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఒకరోజు చేపట్టినున్న సమ్మెకు సహకరించాలని సోమవారం మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప కు మున్సిపల్ కార్మికులతో కలిసి నోటీసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రాము, కార్మీకులు అశోక్, రాజు, ఆదిలక్ష్మి, వన్నూరుమ్మ. తిప్పేస్వామి పాల్గొన్నారు.

## పహల్గాం దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ



రాయదుర్గం, మేజర్ న్యూస్: పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ మాజీ సైనికుల ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ మరియు సనాతన హిందూ సేవాసమితి నాయకులు పట్టణంలోని వినాయకసర్కిల్ నుండి కణేకల్లు రోడ్డులోని కాలేజ్ గ్రౌండ్ వరకు సోమవారం సాయంత్రం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్ మాట్లాడుతూ అత్యంత పురాతనమైన ధర్మం సనాతన ధర్మమని, కాని ఐక్యత ప్రదర్శించడంలో మనం చాలా వెనుకబడి ఉన్నామని తెలిపారు. ప్రతిసారి మన పౌరులపైన, సైనికులపైన దాడి చేసి ప్రాణ నష్టం కలిగించి, మనల్ని మానసికంగా, ఆర్థికంగా దెబ్బకొడుతున్న శత్రు దేశంపై మన దేశ త్రివిధ దళాలు తీసుకొనే ఏ చర్యకైనా, ఏ నిర్ణయానీకైనా మేము తోడు ఉంటామని చాటి చెబుతూ మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో ర్యాలీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగులు అంజన్ కుమార్, ఏవీఎస్ రెడ్డి విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి మాదిగొండే మల్లికార్జున, సనాతన హిందూ సేవా సమితి అధ్యక్షులు ఎం. నాగరాజు, కార్యదర్శి ఎస్ నాగరాజు, సీనియర్ జర్నలిస్టు మద్దిలేటి ప్రభాకర్ , పట్టణ ప్రముఖులు టం కశాల హనుమంతు , గాజుల వెంకటేశులు , పసుపులేటి వెంకటేశులు, జయంతి సురేష్ , సోమ నీలకంఠ , అంబాజీరావు , కొత్తపల్లి సిద్ధప్ప , మాంత శ్రీనివాసులు , అర్జున్ సింగ్ , ఆటో యూనియన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలి

పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్సీఏ రెన్యూవల్ చేసి ఆర్డీటీ సేవలు కొనసాగించాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం తహశీల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి డి. పెద్దయ్య మాట్లాడుతూ అనంతపురం కరువు జిల్లాలో 1969 సంవత్సరంలో ఆర్డీటీని స్థాపించి 56 సంవత్సరాలుగా పేదలకు పలు సేవా కార్యక్రమాలు కొనసాగించడం సంతోషకరమని తెలియజేశారు. ఉమ్మడి జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలోను వందలాది గ్రామాలకు ప్రతి గ్రామంలో ఉన్న నిరుపేద, రైతు, కూలీ,ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచిత ఉన్నతమైన విద్యతో పాటు పేద పిల్లలకు క్రీడలలో శిక్షణ అందిస్తున్నారని తెలియజేశారు. వికలాంగులకు, దివ్యాంగులకు, గర్భిణీలు, బాలింతలకు అనేక ఆరోగ్య సమస్యలు సేవలందిస్తూ అన్ని మతాల కులాల ప్రజల ఆర్డీటీ సేవలు చేస్తోందని తెలియజేశారు.ఆర్డీటీ



సంస్థకు ఇతర దేశాల నుంచి నిధులు రానివ్వకుండా కేంద్రం ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమైన విషయం అని విమర్శించారు. వెంటనే ఏఫ్ఆర్సీఏ ని రెన్యూవల్ చేసి ఆర్డీటీ సేభలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబుళపతి, పెద్దన్న, సురేంద్ర, సూరి, దేవరాజు, బాలరంగప్ప, పులి, బాలనారాయణ, నారాయణమ్మ, పెద్దక్క నాగమునెమ్మ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.